Follow: @ANNTELUGU
20-08-2025
ANN తెలుగు
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 257 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## ఫొటో.. ఎంతో గొప్ప జ్ఞాపకం

### ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వేడుకల్లో సీఎస్ రామకృష్ణారావు, కమిషనర్ ప్రియాంక

**హైదరాబాద్, మహా:** ఒక్క ఫోటో వేల పదాలకు సమాధానం...కొన్ని శతాబ్ధాల పాటు మిగిలిపోయే జ్ఞాపకాలను అందిస్తుంది. ఒక్కో ఫోటో ఒక్కో భావాన్ని, ఆలోచనను వ్యక్తపరుస్తుంది. సెకండ్ల వ్యవధి లో తీసిన ఆ ఫోటోలు ఎన్నో అర్థాలను, ఎన్నో భావోద్వేగాలను కలిగిస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్లో సమాచార ప్రసారాల శాఖ ఏర్పాటు మిగతా 2లో

**టాప్ న్యూస్**

## రాజకీయాల్లో రిజర్వేషన్లు అవసరం లేదు



- విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు సంచలన వ్యాఖ్యలు

03

## హైకోర్టుకు కేసీఆర్



- పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని పిటిషన్ లు
- వేరువేరుగా పిటిషన్ దాఖలు చేసిన కేసీఆర్, హరీశ్ రావు
- ఓ వైపు అసెంబ్లీలో రిపోర్ట్ ప్రవేశ పెడుతామని సీఎం రేవంత్ ప్రకటన

02

## సింగరేణి బంగారు అడుగు



- కర్నాటకలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్
- సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం
- సింగరేణి సీఎండీ ఎన్.బలరాం వెల్లడి
- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు

02

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి

## ఇండియా కూటమి అభ్యర్థిగా అనూహ్య ఎంపిక

### తెలుగు ఉపరాష్ట్రపతికి పార్టీలకు అతీతంగా మద్దతివ్వాలి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిక్వెస్ట్



**న్యూఢిల్లీ, మహా :**

ఉప రాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీం కోర్టు మాజీ న్యాయ మూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును మంగళవారం అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. మిగతా 2లో

### ఇది పోటీ కాదు సైద్ధాంతిక యుద్ధం : ఖర్గే

ఇండియా కూటమి ఎంపిక అనంతరం మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఉప-రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాలు పోటీ చేస్తున్నాయని తెలిపారు. అయితే, రాజకీయ పోటీ కాదని, 'సైద్ధాంతిక యుద్ధమని వ్యాఖ్యానించారు. 'సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మా అభ్యర్థి. ఆయన పేదల పక్షాన ఎలా నిలబడ్డారో, రాజ్యాంగాన్ని ఎలా రక్షించారో దేశ ప్రజలకు బాగా తెలుసు.. ప్రతిపక్ష పార్టీలు అన్నీ మా నిర్ణయానికి మద్దతిచ్చాయి.. అందుకే మేం ఉప-రాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలుస్తున్నాం.. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమి కలిసికట్టుగా నిర్ణయం తీసుకుంది. ఏకాభిప్రాయంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఆమోదించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది ప్రజాస్వామ్యంలో గొప్ప క్షణం' అని ఖర్గే పేర్కొన్నారు.




# తెలంగాణ యూరియా పోరులో ప్రియాంక గాంధీ

### ఫలించిన కాంగ్రెస్ ఎంపీల పోరాటం.. ఎంపీల ఆందోళనకు దిగొచ్చిన కేంద్రం

### తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు

**హైదరాబాద్, మహా:**

తెలంగాణ ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను పరిష్కరించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై చేసిన ఒత్తిడి..కాంగ్రెస్ ఎంపీల పోరాటం ఫలించింది. పార్లమెంట్ ఆవరణలో జరిగిన ఆందోళనలో మంగళవారం కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ కూడా పాల్గొనడంతో కేంద్రం ఖంగుతింది. ఈ పోరు మరింత తీవ్రం కాకముందే.. చర్యలు చేపట్టాలని డిసైడైంది. తక్షణమే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపునకు కేంద్రం హామీ ఇచ్చింది. గుజరాత్, కర్ణాటక నుంచి తక్షణమే తెలంగాణకు యూరియా తరలించాలని ఆదేశాలిచ్చింది. కేంద్రం స్పందన నేపథ్యంలో వారం రోజుల్లో తెలంగాణకు యూరియా వస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంటు ఆవరణలో రెండు రోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే. కేంద్రం తెలంగాణకు 8 లక్షల టన్నుల యూరియా ఇస్తామని చెప్పి, కేవలం 5 లక్షల 32 వేల టన్నులు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. మిగతా 2లో

## ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెడ్డి జాగృతి నిరసన
- సంఘీభావం ప్రకటించిన ఎంపీలు

02



## అధిష్టానం ఆదేశిస్తే కేసీఆర్‌ను కలుస్తా..

- తెలుగు ఉపరాష్ట్రపతికి పార్టీలకు అతీతంగా మద్దతివ్వాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిక్వెస్ట్
- రాజ్యాంగ పరిరక్షకుడనే.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపిక

02



| స్టాక్ మార్కెట్ | |
|---|---|
| సెన్సెక్స్ | 81,644.39 |
| నిఫ్టీ | 24,980.65 |




| బంగారం ధరలు | |
|---|---|
| 24 క్యారెట్ | 1,00,750 |
| 22 క్యారెట్ | 92,350 |
| సిల్వర్ (కేజీ) | 1,16,200 |

# వరద బాధితులను ఆదుకుంటాం

### పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందజేస్తాం

- మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ
- మానవతాదృక్పథంతో ఎకరాకు పదివేలు ఇవ్వాలని నిర్ణయించాం
- కూలిపోయిన విద్యుత్ స్థంబాలు పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం
- ఆదిలాబాద్ జిల్లాలో పర్యటన.. అధికారులతో కలిసి కడెం ప్రాజెక్ట్ పరిశీలన

**ఆదిలాబాద్, మహా:** గత రెండు, మూడు రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి తెలుసుకున్నారు. మిగతా 2లో



## మార్వాడీల నోట్లు కావాలా.. ప్రజల ఓట్లు కావాలా

### స్థానికుల వ్యాపారాల రక్షణకు చట్టం తేవాలి

తెలంగాణేతరులు ఇక్కడ భూమి కొనడానికి వీల్లేదు

మార్వాడీ సమస్య పరిష్కారాలు సదస్సులో వక్తల డిమాండ్

గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల దుకాణాల్లో కొనుగోళ్లు చేయవద్దని తీర్మానం

**హైదరాబాద్, మహా :** మార్వాడీ కమ్యూనిటీ ప్రతినిధులు తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని కించపరిచేలా మాట్లాడటం తగదని ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. వాళ్ల పెద్ద పెట్టుబడుల ధాటికి తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా చిరు వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో



## మండపాలకు ఉచిత విద్యుత్

- గణేష్ నవరాత్రులకు రూ. 30 కోట్లు కేటాయింపు
- సాఫీగా గణేష్ ఉత్సవాలు పూర్తవాలి
- మంత్రి పొన్నం కీలక ప్రకటన

03







# బీసీలు, ఓబీసీలకు న్యాయం ఎక్కడుంది

## సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ప్రశ్న

**హైదరాబాద్, మహా :** బీసీ, ఓబీసీలకు "న్యాయం చేశాం" అని డబ్బా కొట్టుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాదనలపై తెలంగాణ బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఎన్డీయే తరపున ఉన్న ఓబీసీ అభ్యర్థి రాధాకృష్ణకు వ్యతిరేకంగా, ఇండియా బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిని ఆహ్వానించడం ద్వారా సిఎం ద్వంద్వ వైఖరి బహిర్గతమైందని పార్టీ వ్యాఖ్యానించింది. "ఇది కపటత్వం కాకపోతే మరి ఏం?" అని రాష్ట్ర బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జ్ ఎన్. వి. సుభాష్ ప్రశ్నించారు. కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థి బీసీలకు న్యాయం చేస్తారని చెప్పడం, ద్వార మరోసారి కాంగ్రెస్ బహిర్గతమైందన్నారుకేంద్రంలోనూ, తెలంగాణలోనూ, బీసీలు, ఓబీసీలను ఎప్పుడూ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇది అలవాటే అని ఆయన ఎత్తిచూపారు. బీసీలు, ఓబీసీల సాధికారత కోసం ఎప్పుడూ కృషి చేసింది బీజేపీ మాత్రమేనని, ఒకప్పుడు మండల్ కమిషన్ నివేదికను అంగీకరించేందుకు కూడా వెనుకంజ వేసిన కాంగ్రెస్‌తో బీజేపీ తేడా ఇక్కడే స్పష్టమవుతుందని సుభాష్ గుర్తు చేశారు. "ప్రజలు అమాయకులు కారు. కాంగ్రెస్ గత చరిత్ర బాగా తెలుసు. బీసీలు, ఓబీసీలను ఎప్పుడూ పైకి లేపలేదు. ఇప్పుడు మాత్రం అబద్ధాలతో మోసగించేందుకు ప్రయత్నిస్తోంది," అని ఆయన అన్నారు.

ఎన్డీయే అభ్యర్థిపై నమ్మకం వ్యక్తం చేస్తూ, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా, మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన రాధాకృష్ణ ప్రతిభావంతమైన ప్రయాణాన్ని సుభాష్ ప్రస్తావించారు. "మా అభ్యర్థికి అర్హత ఉంది, విశ్వసనీయత ఉంది, సామాజిక వర్గాల మద్దతు ఉంది. ఇండియా బ్లాక్ తమ అభ్యర్థి విజయం సాధించలేదని ముందే తెలుసుకుని, రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జిని కేవలం బలి పశువుగా నిలబెట్టింది," అని ఆయన అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బీసీలకు న్యాయం అని చెప్పడం తప్పుదారి పట్టించేలా ఉండటమే కాక, హాస్యాస్పదమని సుభాష్ ఎద్దేవా చేశారు. "తెలంగాణ ప్రజలు ఈ నాటకాన్ని బాగా గుర్తిస్తున్నారు. బీసీలు, ఓబీసీలకు న్యాయం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ మరియు దాని మిత్రులకు లేదు. వారి కపటత్వం బహిరంగంగా బయటపడింది," అని సుభాష్ పేర్కొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే కేసీఆర్‌ను కలుస్తా

- తెలుగు ఉపరాష్ట్రపతికి పార్టీలకు అతీతంగా మద్దతివ్వాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిక్వెస్ట్
- రాజ్యాంగ పరిరక్షకుడనే.. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపిక

**హైదరాబాద్, మహా :** ఇండి కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం హర్షణీయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందన్నారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలపాలని ఆయన పలు పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఎన్డీయే ప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు. రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ దుర్వినియోగం చేస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికలను అపహాస్యం చేస్తోందని ఆరోపించారు. 'రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న ఇండి కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న ఎన్డీయే మరోవైపు' అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. పీవీ నరసింహరావు తర్వాత



తెలుగువాడిని కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చిందన్నారు. ఇందుకోసం తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలని రేవంత్ కోరారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, ఎంఐఎం సహా అన్ని పార్టీలు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలని చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలన్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదని, ఇండి కూటమి అభ్యర్థి అని రేవంత్ రెడ్డి వివరించారు.

**తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తిని ప్రదర్శించాలి**

ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారని, నంద్యాల ఉప ఎన్నికల్లో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలుగువాడు కీలక పదవిలో ఉండాలనే భావనతోనే ఎన్టీఆర్ సహకరించారని అన్నారు. ఇప్పుడు మరోసారి తెలుగునేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి వెనుకబడిన రైతు కుటుంబం నుంచి వచ్చారన్న సీఎం ఆయన న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని వివరించారు. ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందని అన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్, టీడీపీ, వైసీపీ, ఎంఐఎం సహా అన్ని పార్టీలు సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలని రేవంత్ రెడ్డి అన్నారు.

**బీసీ బిల్లు ఆమోదం పొందాలంటే**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కులగణన చేసి బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించామని రేవంత్ రెడ్డి వివరించారు. బీసీ బిల్లు ఆమోదం పొందాలంటే న్యాయకోవిదుడు కీలక పదవిలో ఉండాలన్నారు. రాధాకృష్ణన్ గెలిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదని అన్నారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని రేవంత్ రెడ్డి అన్నారు. తాము ఉత్తర, దక్షిణ భారత్ పేరిట విభజన రాజకీయాలు చేయట్లేదన్నారు. విభజన రాజకీయాల నుంచి దేశాన్ని రక్షించటం కోసం పోరాడుతున్నామన్నారు. ఇది తెలంగాణ వర్సెస్ తమిళనాడు అంశం కాదని ఆయన అభివర్ణించారు. కులగణన నివేదికపై తాము వేసిన స్వతంత్ర కమిటీ ఛైర్మన్ జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అని రేవంత్ వివరించారు. సీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో న్యాయం జరగాలంటూ ఇటీవల నివేదిక ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. బీసీలకు న్యాయం కోరుతూ నివేదిక ఇచ్చారు కనుక భవిష్యత్‌లోనూ న్యాయం చేస్తారన్నారు. తెలుగు వాళ్లంతా ఒకటిగా ఉండి తెలుగువాడిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

**ఇప్పుడు కేసీఆర్ సమయం ఇస్తే కలుస్తా**

ప్రెస్‌మీట్ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇండి కూటమి నేతలు చెబితే కేసీఆర్‌ను కలుస్తానని వివరించారు. అయితే ఆయన అపాయింట్‌మెంట్ ఇస్తారో లేదో తెలియదని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఆస్పత్రిలో ఉన్నప్పుడు తానే స్వయంగా వెళ్లి కలిశానని గుర్తుచేశారు. ఇప్పుడు ఆయన సమయం ఇస్తే కలుస్తానని వివరించారు. పార్టీలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆత్మప్రబోధానుసారం ఓట్లు వేయాలని ఆయన అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# మార్వాడీల నోట్లు కావాలా.. ప్రజల ఓట్లు కావాలా

## స్థానికుల వ్యాపారాల రక్షణకు చట్టం తేవాలి

### తెలంగాణేతరులు ఇక్కడ భూమి కొనడానికి వీల్లేదు

### మార్వాడీ సమస్య పరిష్కారాలు సదస్సులో వక్తల డిమాండ్

### గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల దుకాణాల్లో కొనుగోళ్లు చేయవద్దని తీర్మానం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమంలో 'మా వ్యాపారాలు మాకే' అన్న నినాదం రాలేదని, ఆలస్యంగానైనా దీని మీద చర్చ మొదలవడం అవసరమని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మార్వాడీ సమస్య పరిష్కారాలు' అంశంపై జరిగిన సదస్సులో హరగోపాల్ మాట్లాడారు.

తెలంగాణలోని స్థానిక చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారికి భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మార్వాడీలు తెలంగాణ పల్లెల్లోకి చొరబడి తమ ఉపాధిని ధ్వంసం చేస్తున్నారని ఆర్యవైశ్య, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు సదస్సులో ఆందోళన వ్యక్తం చేశారు. మార్వాడీల నోట్లు కావాలా? తెలంగాణ ప్రజల ఓట్లు కావాలా? రాజకీయ నాయకులు తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. మార్వాడీల వల్ల తెలంగాణ జీడీపీ పెరిగిందని బండి సంజయ్ అంటున్నారని, జీఎస్టీ ఎగవేసే వాళ్లతో జీడీపీ ఎలా పెరిగిందో చెప్పాలని ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధి సముద్రాల శ్రీకాంత్ ప్రశ్నించారు. తెలంగాణ పండగల స్ఫూర్తిని మార్వాడీలు దెబ్బతీస్తున్నారని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ మండిపడ్డారు. ఆహార ఉత్పత్తులు, సరుకుల కల్తీ దందాలో 97 శాతం మార్వాడీలే ఉన్నారని ఆరోపించారు. ఆభరణాల తయారీలో మార్వాడీలు మోసపూరితంగా వ్యవహరిస్తారని తెలంగాణ విశ్వకర్మ ప్రతినిధి పరిపూర్ణాచారి ఆరోపించారు. ఐదు లక్షల కన్నా తక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో తెలంగాణేతర వ్యక్తుల వ్యాపారాలను అనుమతించకుండా ప్రభుత్వం నిబంధనలు తీసుకురావాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి డిమాండ్ చేశారు. మార్వాడీలు ఇచ్చే చందాల కోసమే రాజకీయ పార్టీల నేతలు వాళ్ల దారుణాలపై పల్లెత్తు మాట అనడం లేదని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి విమర్శించారు. కాగా, తెలంగాణలో స్థానికుల వ్యాపారాల రక్షణ కోసం, తెలంగాణేతరులు ఇక్కడ భూములు కొనకుండా ప్రభుత్వం చట్టాలు తేవాలని సదస్సులో తీర్మానించారు. రాష్ట్రంలో నెలకొల్పే ప్రతి సంస్థలో స్థానికులకే 80శాతం ఉద్యోగాలు ఇచ్చేలా నిబంధన తీసుకురావాలని డిమాండ్ చేశారు. గుజరాత్, రాజస్థాన్ వ్యాపారుల వద్ద కొనుగోళ్లు చేయవద్దని పిలుపునిచ్చారు..

# తెలంగాణ యూరియా పోరులో ప్రియాంక గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా సుమారు 3 లక్షల టన్నుల యూరియా ఇవ్వాల్సి ఉందని, ఈ కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**లోక్ సభలో కాంగ్రెస్ ఎంపీల ఆందోళన**

తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం లోక్ సభలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 'యూరియా తగ్గింది.. తెలంగాణ రైతులకు సమస్య పెరిగింది' అనే ప్లకార్డు పట్టుకొని పోడియం వైపు దూసుకెళ్లారు. ఈ క్రమంలో ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కాసేపు సభ వాయిదా పడింది. అనంతరం ఎంపీలు పార్లమెంటు ఆవరణలో వయనాడ్ ఎంపీ, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీతో కలిసి ఆందోళన చేశారు. రాష్ట్రానికి తక్షణం యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలోని బీఆర్ఎస్ ఎంపీలు, లోక్ సభలో ఉన్న బీజేపీ ఎంపీలు స్పందించపోవడం పై విస్మయం వ్యక్తమైంది. ఆందోళనలలో ఎంపీలు మల్లురవి, చామల కిరణ్, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, రామసహాయం రఘురామిరెడ్డి, వంశీక్రిష్ణ, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెడ్డి జాగృతి నిరసన

### సంఘీభావం ప్రకటించిన ఎంపీలు

**ఢిల్లీ, మహా:** ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్‌లో మంగళవారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి నాయకులు డిమాండ్ చేశారు. సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం, చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు కావలసిన ఆర్థిక వనరులు లేకపోవడం, తగిన వ్యవసాయ సబ్సిడీలు అందకపోవడం వల్ల తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందక ఇబ్బందులు పడుతున్నామని, కావున జాతీయ స్థాయిలో కమిషన్, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవ రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యులు నీరుడు దయాకర్ రెడ్డి, హరిశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవిత, వర్కింగ్ ప్రెసిడెంట్ మేక సోమిరెడ్డి, అగ్రవర్ణ పేదల సమితి పెంజర్ల మహేందర్ రెడ్డి, అలాగే రెడ్డి జాగృతి వివిధ జిల్లా అధ్యక్షులు దేవుడి నర్సింహా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మెండు శ్రీకాంత్ రెడ్డి, స్వప్న రెడ్డి, దుర్గ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డితో పాటు ఇతర రాష్ట్రాల నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్, రఘురామిరెడ్డి తదితరులు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# హైకోర్టుకు కేసీఆర్



- పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని పిటిషన్ లు
- వేరువేరుగా పిటిషన్ దాఖలు చేసిన కేసీఆర్, హరీశ్ రావు
- ఓ వైపు అసెంబ్లీలో రిపోర్ట్ ప్రవేశ పెడుతామని సీఎం రేవంత్ ప్రకటన

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ నేతలకు కాళేశ్వరం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక భయం పట్టుకుంది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్లు నేడు విచారించే అవకాశం ఉంది.

**వైఫల్యానికి బాధ్యత ఎవరిది?**

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ మొదలుకొని నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అనేక లోపాలు, అక్రమాలు జరిగినట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతోంది. బ్యారేజీల నిర్మాణంలో లోపాలను ఎత్తిచూపడంతో పాటు ఏ వైఫల్యానికి ఎవరు బాధ్యులో సవివరంగా పేర్కొంది. గతంలో న్యాయ విచారణ కమిషన్ల నివేదికలపై ఏ రాష్ట్రంలో ఏం చేశారనే అంశాలపై నేటి కేబినెట్ భేటీ దృష్టి సారించే అవకాశం ఉంది. కమిషన్ ఇచ్చిన 700 పేజీల నివేదికలోని అంశాలను అధికారుల బృందం క్లుప్తంగా ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. వ్యక్తిగత నిర్ణయాలు, రాజకీయ నాయకత్వ ప్రభావంతో పరిపాలన, ప్రణాళికపరమైన లోపాలతో పాటు సాంకేతిక అంశాలను విస్మరించారని కమిషన్ పేర్కొన్నట్లు అధికారుల కమిటీ అభిప్రాయపడినట్లు తెలిసింది.

**అసెంబ్లీలో ప్రవేశపెడతామన్న సీఎం..**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిన్‌పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెడతామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తర్వాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని సీఎం తెలిపారు. శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**కూటమి అభ్యర్థి నేపథ్యం ఇదే**

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిర్ణయించింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధికారికంగా ప్రకటించారు. తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి.. వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లా పట్టా పొందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాటు 2007 నుంచి 2011 వరకూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అంతకు ముందు 2005 నుంచి 2007 వరకూ గువహటి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ అనంతరం గోవా రాష్ట్రానికి తొలి లోకాయుక్త ఛైర్మన్‌గా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఆగస్టు 21తో నామినేషన్ ముగియనుంది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు చరిత్రాత్మక తీర్పులు, రాజ్యాంగ సూత్రాల నిబద్ధతకు మారు పేరుగా నిలిచారు. ఇండియా కూటమి న్యాయకోవిదుడిని వ్యూహాత్మకంగా ఎంపిక చేసింది. ఆయన అభ్యర్థిత్వం చట్టపరమైన ఆకర్షణతో పాటు పార్టీలకు అతీతంగా ఐక్యతకు చిహ్నంగా పరిగణిస్తున్నారు ఇది సంస్థాగత విశ్వసనీయత, సమ్మిళిత నాయకత్వంపై ఇండియా కూటమి ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది.

# వరద బాధితులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే రూ.9 కోట్లతో మరమ్మతు పనులు పూర్తి చేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు.

**బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తాం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పంట నష్టపోతే రైతులకు ఎప్పుడూ నష్టపరిహారం ఇవ్వలేదని.. కానీ



కాంగ్రెస్ ప్రభుత్వం మానవతాదృక్పథంతో ఎకరాకు పదివేలు ఇవ్వాలని నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం సంభవించిందని, రోడ్లు, పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. పలుచోట్ల విద్యుత్ స్థంబాలు కూలిపోయాయని, పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు మంత్రి జూపల్లి ప్రకటనతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని వివరించారు. అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ దండేవిట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో.. ఎంతో గొప్ప జ్ఞాపకం

## ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### వేడుకల్లో సీఎస్ రామకృష్ణారావు, కమిషనర్ ప్రియాంక




(మొదటిపేజీ తరువాయి)

చేసిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక , ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి , సీఎం సీపిఆర్వో మల్సూరు తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించాను. చాలా ఫోటోలు ఆకట్టుకునేలా ఉన్నాయి. అందులో ఫోటోలు తీసిన విధానం, ఫోటోగ్రాఫర్లు పడిన కష్టం ఫోటోలలో స్పష్టంగా కనిపించింది. అద్భుతంగా తీసిన ఫోటోలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తుంది. మధుర జ్ఞాపకాలను నెమరేసుకోవడంలోనే కాదు క్లిష్టమైన సమస్యల పరిష్కారంలో కూడా ఫోటోలు ఎంతో ఉపయోగపడిన సందర్భాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య కేసు దర్యాప్తులో ఒకే ఒక్క ఫోటో కీలక ఆధారంగా మారి నిందితులకు శిక్ష పడేలా చేసింది. అదీ ఫోటో కున్న విలువ అని మంత్రి అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రాజీ యువ వికాసం, జనరల్ విభాగాల్లో గెలుపొందిన ఉత్తమ ఫోటోగ్రాఫర్లను సన్మానించి అవార్డులు అందజేశారు. ఫోటో గ్రాఫర్లను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం భవిష్యత్ లో కూడా కొనసాగిస్తుందన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంతో పాటు దేశంలోని ఫోటోగ్రాఫర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొమ్మిది రోజుల పాటు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

## క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, మహా:** దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతుందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తన నివాసంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు తొమ్మిది రోజుల పాటు ఉత్సాహభరితంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహించబోతున్నామని ఆయన అన్నారు. ఆగస్టు 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ నగరం లోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రాంగణాలతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని మంత్రి తెలిపారు.

**రోజుకొక కార్యక్రమం చొప్పున రూపకల్పన..**

ఈ ఉత్సవాలలో ఏడాది వయసున్న పిల్లల నుంచి 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్స్ వరకు పాల్గొనే విధంగా రోజుకొక కార్యక్రమం చొప్పున రూపకల్పన చేశామని మంత్రి తెలిపారు. క్రీడల పట్ల అవగాహన, ఆలోచన, ఆచరణ అన్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు యావత్ క్రీడా కుటుంబ సభ్యులు మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. నూతన క్రీడా విధానం 2025 అమలులో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవాలకు రూపకల్పన జరిగిందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఖేలో ఇండియా అధికారి డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో రిజర్వేషన్లు అవసరం లేదు

## విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలి

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు సంచలన వ్యాఖ్యలు

**వికారాబాద్, మహా:** విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని, రాజకీయాల్లో అవసరం లేదని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు వ్యాఖ్యానించారు. వికారాబాద్ జిల్లా బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని ప్రశ్నించారు. బీసీలకు ఇప్పటికే బీసీబీ, బీసీఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని.. రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని దుయ్యబట్టారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని, ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని ఫైర్ అయ్యారు.

**వికారాబాద్ జిల్లాను అనంతగిరిగా మారుస్తాం..**

రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని, అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని, అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని, ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు.



# ఎఎన్ఎన్ నర్సయ్యతాతకు అభినందన

## బిగ్ బాస్ అగ్నిపరీక్షలో పాల్గొన్నందుకు శుభాకాంక్షలు

**హైదరాబాద్, మహా:** తన ప్రతిభతో బిగ్ బాస్ అగ్నిపరీక్ష వరకు మెప్పించి వెళ్ళిన ఎఎన్ఎన్ జర్నలిస్ట్, యాంకర్, రచయిత, గాయకుడు నర్సయ్యతాత ను ఎఎన్ఎన్ ఛానల్, మహా పత్రిక ఉద్యోగులు అభినందించారు. ఎఎన్ఎన్ ఛానల్ లో ప్రసారమైన మార్నింగ్ న్యూస్ విత్ నర్సయ్యతాత, తగ్గేదెలే నర్సయ్యతాతతో రప్పారప్పా కార్యక్రమాలతో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నర్సయ్య తాత తన ఆటపాటలతో ప్రేక్షకులను రంజింపజేస్తున్నాడు. ఈ క్రమంలోనే బిగ్ బాస్ అగ్నిపరీక్షకు పిలుపురాగానే నర్సయ్య పాల్గొన్నాడు., ఇందుకు సంబంధించిన ప్రోమోను మా టీవీ విడుదల చేసింది. అగ్నిపరీక్షలో పాల్గొన్న నర్సయ్యతాతను ఎఎన్ఎన్ సీఈవో కంది రామచంద్రారెడ్డి అభినందించారు.



# మిస్ యూనివర్స్ ఇండియా 2025గా మణిక విశ్వకర్మ

**మహా:** ఈ ఏడాది మిస్ యూనివర్స్ ఇండియా టైటిల్‌ను మణిక విశ్వకర్మ గెలుచుకున్నారు. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన పోటీల్లో ఆమె కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. దీంతో గత సంవత్సరం విజేత రియా సింఘా, మణికకు కిరీటాన్ని అలంకరించారు. రాబోయే నవంబర్‌లో థాయ్‌లాండ్‌లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరపున మణిక విశ్వకర్మ ప్రాతినిధ్యం వహించనున్నారు. మిస్ యూనివర్స్ ఇండియా 2025 జ్యూరీ మెంబర్, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ. "ఈ పోటీ చాలా టఫ్‌గా జరిగింది. మణిక విశ్వకర్మ విజేత కావడం ఆనందంగా ఉంది. ఆమె తప్పకుండా మిస్ యూనివర్స్ వేదికపై భారత్ గర్వపడేలా చేస్తుంది" అని తెలిపారు.

**ఇదీ మణిక బ్యాక్ గ్రౌండ్**

రాజస్థాన్‌లో పుట్టిన మణిక ప్రస్తుతం ఢిల్లీలో నివసిస్తున్నారు. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. క్లాసికల్ డ్యాన్సర్‌గా జాతీయస్థాయిలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు. చిత్రలేఖనంలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తున్నారు. గతేడాది మిస్ యూనివర్స్ రాజస్థాన్ 2024 టైటిల్‌ను కూడా గెలుచుకున్నారు. అందాల పోటీల్లో మాత్రమే కాదు సమాజ సేవలోనూ మణిక విశ్వకర్మ ముందున్నారు. న్యూరోలాజికల్ సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయం చేయడానికి న్యూరోనోవా అనే సంస్థను స్థాపించి సేవలు అందిస్తున్నారు. అయితే మిస్ యూనివర్స్ ఇండియా అయ్యాక మీడియాతో మాట్లాడారు.

# ఇంకేముంది..అంతా అయిపోయింది!

- **ఒక ఫోటో వేయి పదాలకు సమానం**
- **హరీష్ రావుపై మంత్రి పొంగులేటి సెటైర్లు**
- **బీఆర్ఎస్ నేత హావభావాలకు మంత్రి క్యాప్షన్!**



**హైదరాబాద్, మహా:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఒక ఫోటో వేయి పదాలకు సమానం అన్నట్లుగా మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ హైదరాబాద్‌లో నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్‌లో ఓ ఛాయాచిత్రం ముఖ్యఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని విపరీతంగా ఆకర్షించింది. ఆఫోటో ఎవరిదోకాదు.. ప్రతిపక్షానికి చెందిన మాజీ మంత్రి హరీష్‌రావుది కావడం గమనార్హం!

**హరీష్‌రావులో నెలకొన్న నైరాశ్యాన్ని..**

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఓ సందర్భంలో వ్యక్తం చేసిన హావభావాలను హైదరాబాద్‌కు చెందిన కె. దుర్గా నరసింహారావు అనే ఫోటోగ్రాఫర్ ఒడిసిపట్టారు. సరిగ్గా అదే సమయంలో కెమెరాను క్లిక్ మనిపించి ఫోటోను ఎగ్జిబిషన్ పోటీలకు పంపించి ప్రత్యేక కన్సోలేషన్ బహుమతి పట్టేశారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సమయంలో ఆ ఫోటో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మరీ ఎక్కువగా ఆకర్షించింది. అందుకే ఆయన తన ప్రసంగంలో ఈ ఫోటో గురించి ప్రస్తావిస్తూ ఆ ఫోటోకు తనదైన శైలిలో క్యాప్షన్ పెట్టారు. ఇంకేముంది ..అంతా అయిపోయింది అంటూ హరీష్‌రావులో నెలకొన్న నైరాశ్యాన్ని ఈ ఫోటో ప్రపంచానికి పరిచయం చేసిందని పొంగులేటి వ్యాఖ్యానించారు.

# సింగరేణి బంగారు అడుగు

## కర్నాటకలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్

### సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం

### సింగరేణి సీఎండీ ఎన్.బలరాం వెల్లడి

### సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 19 (మహా):** సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్ లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్ 1 బిడ్డర్ గా నిలిచినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరాం మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లైందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ**

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు...**

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ను వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ ఎన్.బలరాంకు ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సు సింగరేణి దక్కించుకోవడం విశేషం.

# మండపాలకు ఉచిత విద్యుత్

## గణేష్ నవరాత్రులకు రూ. 30 కోట్లు కేటాయింపు

## సాఫీగా గణేష్ ఉత్సవాలు పూర్తవాలి.. మంత్రి పొన్నం కీలక ప్రకటన



**హైదరాబాద్, మహా :** భాగ్యనగరంలో సామూహిక వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఆగస్టు 27న మొదలయ్యే వినాయక చవితి పండుగ నుంచి సామూహిక గణేష్ నిమజ్జన కార్యక్రమ పూర్తయ్యేంత వరకు ఎక్కడా ఎలాంటి చిన్న ఘటన చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించారు. అలానే వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం 30 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ సమావేశంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం మొదలు.. నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలానే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నంతో పాటుగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, డీజీపీ జితేందర్, హెచ్ఎండీఏ కమిషనర్‌తో పాటుగా మూడు కమిషనరేట్ల అధికారులు, రంగారెడ్డి, హైదరాబాద్ , జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రజల సాయంతో రాష్ట్రంలోనే కాక దేశంలోనే హైదరాబాద్ నగరంలో గణేష్ ఉత్సవాలు అద్భుతంగా జరుగుతాయని, ఈసారి గణేష్ ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలానే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపారు. ఈ అంశంలో పోయిన ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏంతో సాయం చేశారని ఈ సందర్భంగా మంత్రి పొన్నం గుర్తు చేశారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర రాజధానిలో జరిగే అతిపెద్ద వేడుక గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, ఆరోగ్య, పోలీస్ విభాగాలు కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నగరంలో, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, అలానే మండపాల వద్ద విద్యుత్ షాక్ వంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలానే నిమజ్జనం వేళ విగ్రహాలకు, వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు.



# మార్కెట్ యార్డులో ఈ టెండర్ వేలం సోమవారానికి వాయిదా!

## మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా మహా:** ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో ఈ టెండర్ వేలం ప్రదర్శన, సాంకేతికత లోపం కారణంగా నిలిపివేయడం జరిగిందని చైర్మన్ గురునాథ్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో గత నెల రోజుల క్రితం నూతనంగా నిర్మించిన 17 దుకాణ సముదాయాలకు, జిల్లా అధికారుల సమక్షంలో ఈ టెండర్ ద్వారా బహిరంగ ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం ఈ యొక్క వేలంలో దుకాణం సొంతం చేసుకున్న వాళ్లు, తగిన రుసుము చెల్లించి అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. కానీ వాటిలో మూడు దుకాణాలకు సంబంధించి వేలంలో దక్కించుకున్నవారు అనివార్య కారణాలవల్ల వాటిని రద్దు చేసుకోవడంతో, అధికారులు తిరిగి ఈ టెండర్ ద్వారా మరో అవకాశం ప్రజలకు కల్పించారు. ఈ యొక్క మూడు దుకాణాలకు ఆన్ లైన్ లో 12 దరఖాస్తులు రావడంతో మంగళవారం ఈ టెండర్ ద్వారా వారి పేర్లను ప్రకటించాల్సి ఉండగా, ఆన్ లైన్ లో సాంకేతిక లోపం కారణంగా సోమవారానికి వాయిదా వేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO: APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919

మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?
జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం
ANN SCHOOL OF JOURNALISMలో
జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.

గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
ఇదే మా ఆహ్వానం
పరిమితమైన సీట్లు, సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన
మీరున్న చోటు నుండే ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు
8 వారాలు, 16 ఆన్‌లైన్ క్లాసులు
కోర్సు పూర్తైన విద్యార్థులకు జర్నలిజం సర్టిఫికెట్ ఇవ్వబడును
మెరిట్ స్టూడెంట్స్ కు ఇంటర్న్‌షిప్ అవకాశం.. రికమండేషన్ లెటర్
LIMITED TIME HURRY UP! LIMITED TIME
త్వరపడండి...
FOR ADMISSIONS CONTACT:
+91 99891 89875
SCAN ME
APPLY ON OUR OFFICIAL WEBSITE:
WWW.ANNSCHOOLOFJOURNALISM.COM





# దృశ్యం పదిలం

## ఫోటో గ్రఫికి పెరుగుతున్న క్రేజ్
## వెడ్డింగ్ వేడుకలకు లక్షల ఖర్చు
## పల్లెల్లో నటీనటులే.. నవదంపతులు

**ఆమనగల్లు, మహా :** జీవిత కాలంలోని మధుర క్షణాలను పది కాలాల పాటు పదిల పరిచే వస్తువు ఫోటో. జీవితంలో మరపురాని మధుర ఘట్టాలను బంధించి భద్రపరిచే శక్తి ఒక ఫోటోగ్రఫీకి ఉంది. ఒకప్పుడు సంపన్నుల కే పరిమితమైన ఫోటోగ్రఫీ నేడు సామాన్యుల జీవితంలోని మధుర ఘట్టాలను భద్రపరుస్తుంది. ఒకప్పుడు కష్టంతో కూడుకున్న ఫోటోగ్రఫీ ప్రస్తుతం టెక్నాలజీలో సులువుగా మారింది దీంతో ఫోటోగ్రఫీ అద్భుత ఆదరణ లభిస్తుంది. నాడు పట్టణాలకే పరిమితమైన ఫొటోస్ వీడియోలు నేడు మారుమూల గ్రామాల్లో కూడా వెలిశాయి అంటే ఫోటోగ్రఫీ ఎంత అభివృద్ధి చెందిందో అర్థమవుతుంది కెమెరాలు సెల్ఫోన్లో మార్కెట్ లో ఎన్ని అడుగు పెట్టిన నిశ్చితార్థం వివాహాది శుభకార్యాలు గృహప్రవేశం లాంటి కార్యక్రమాలకు ఫోటోగ్రాఫర్ ని ఆశ్రయిస్తున్నారు శాశ్వతంగా దాచుకునే పెళ్లి ఫోటోలు ఫోటోగ్రఫి వృత్తిలో ఉండే వారు నైపుణ్యంతో చిత్రీకరిస్తారని ఆ బాధ్యతలను వారికి అప్పగిస్తున్నారు ముఖ్యంగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ప్రస్తుతం క్రేజ్ ఏర్పడింది వధూవరులు అందంగా చిత్రీకరించుకుని వదిలాపరచుకోవాలి అని భావించి ఖర్చు ఎక్కువైనా వెనకాడటం లేదు. సాధారణంగా ఒక పెళ్లి ఫోటో తీసి ఆల్బమ్ రూపొందిస్తే రూపాయలు 30 నుంచి 40 వేలు ఖర్చు అవుతుంది అయితే అత్యాధునిక కెమెరాలు లైటింగ్ సిస్టం తో ఫోటో షూట్ చేస్తే రెండు నుంచి మూడు లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఫోటోగ్రాఫర్లు లక్షలు ఖర్చుపెట్టి సినిమా షూటింగ్ తలపించేలా వెడ్డింగ్ ఫోటో షూట్ చేస్తున్నారు మొత్తానికి ఫోటోగ్రఫీ కూడా వేగంగా అభివృద్ధి చెందుతూ కొంత పుంతలు తొక్కుతుంది.

**నవ జంట ఎంచుకున్న పాటలకు వీడియో చిత్రీకరణ**

ప్రీ వెడ్డింగ్ షూట్ పై ఆసక్తి చూపుతున్న నవ దంపతులు ఈ సమాజంలో పెళ్లి అనేది అతి ముఖ్యమైన ఘట్టం.. ఇద్దరు విభిన్న వ్యక్తులను ఏకం చేసే అద్భుత బంధమే వివాహం. అలాంటి పెళ్లిని పది కాలాల పాటు ఒక మధుర జ్ఞాపకంలా మలుచు కోవాలని ఇరు కుటుంబాలు ఆరాటపడటం సహజమే. నిశ్చితార్థం, వివాహం, అప్పగింతలు, రిసెప్షన్, ఆర్కెస్ట్రా, సెలబ్రిటీలు, బరాత్ ఊరేగింపులో డ్యాన్సులు దాకా అనేక కార్యాలు పెళ్లిలో భాగమయ్యాయి, వరుడు నటుడిగా,వధువు నటిగా మారుతున్నారు. ఈవెంట్స్ మేనేజ్మెంట్ సంస్థల సభ్యులు దర్శక, నిర్మాతలుగా అవతారమెత్తి నవ దంపతుల ఫొటోలు, వీడియోలు చిత్రీకరిస్తున్నారు. సినిమాల్లోని కొత్త పాటలకు అనుగుణంగా వాటిని నటింపజేస్తున్నారు. ఇప్పుడు వెడ్డింగ్ ఫిల్మ్' అనే కొత్త 'పెళ్లి మండపంలో నూతన జంట డ్యాన్స్ ట్రెండ్ను విపరీతంగా ఆదరిస్తున్నారు.

**మధుర జ్ఞాపకంగా మార్చేందుకు..**

గతంలో పెళ్లి, ప్రత్యేక సందర్భాలకే పరిమితమైన ఫొటోలు.. మారుతున్న ట్రెండ్కు అనుగుణంగా పోస్ట్ వెడ్డింగ్, ప్రివెడ్డింగ్, ఫొటో షూట్స్, హల్దీ, మెహందీతో పాటు సినిమా సాంగ్స్కు అనుగుణంగా అపురూపమైన ఫొటోలను కరిజ్మా, క్యాన్వెరా అల్బమ్లతో ముస్తాబు చేసి అందిస్తున్న ఫొటోలకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఈ క్రేజ్ను తమ ఉపాధిగా మల్చుకుంటున్నారు యువత. లెన్స్ కెమెరాలతో పాటు డ్రోన్, క్రేన్ కెమెరాలతో ఓవైపు షూట్ చేస్తూనే మరోవైపు జరుగుతున్న షూటింగ్ను లైవ్ ద్వారా వీక్షించేలా ఫంక్షన్ హాల్ నలువైపులా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రీవెడ్డింగ్ సాంగ్స్తో పెళ్లిల్లకు కొత్త అందాలు అద్దుతూ ఔరా అనిపిస్తున్నారు. షూట్ చేసిన ఫొటోలను ఆకర్షణీయమైన ఆల్బమ్స్ తయారు చేస్తూ పెళ్లిళ్లు, శుభకార్యాలు, సంబరాలను చిరకాలం గుర్తుండే మధుర స్మృతిగా మలుస్తున్నారు. పెళ్లి నిశ్చితార్థం తేదీ ఖరారు కాగానే ప్రీవెడ్డింగ్ ఫొటో,వీడియో షూట్ల సందడి మొదలవుతుంది. పర్యాటకం, దేవాలయం,హోటల్స్,మాల్స్ ప్రాంతాల్లో షూట్స్ చేయడానికి ఇద్దరే (వధువు, వరుడు) ఉంటారు. అయితే పెళ్లిలో బంధువులు, మిత్రులు,శ్రేయాభిలాషులు వస్తారని, ఈవెంట్స్ మేనేజ్మెంట్ వారు పెళ్లికే



## వెడ్డింగ్ ప్యాకేజీలు..

పేరిట నమోదు ఇటీవల కాలంలో వెడ్డింగ్ ఫిల్మ్ జోరందుకుంది. తమ హో దాను ప్రతిబింబించేలా పెళ్లిని ఘనంగా జరిపిస్తున్నారు. ఇది ఖర్చుతో కూడు కున్న పని అయినా వారు వెనుకడుగు వేయడం లేదు. 5 నుంచి 10 నిమిషాల నిడివి ఉండే వెడ్డింగ్ ఫిల్మ్ నిర్మాణం కోసం రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. దీంతో ఈవెంట్ మేనేజర్లు విందు భోజనాలు, కల్యాణ మండపాల అలంకరణలు, ఫొటో,వీడియో షూట్లు, నృత్యాలు, లైవ్ మ్యూజిక్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ వంటి వాటికి వేర్వేరు ధరలు నిర్ణయిస్తున్నారు. అన్ని కలిపి ఒక ప్యాకేజీగాను, అలా కాకుండా వేర్వేరు ప్యాకేజీలుగా వెసులుబాటు కల్పిస్తున్నారు. కనీసం రూ. లక్ష నుంచి మొదలుకొని పై వరకు ఖర్చు చేస్తున్నారు.ఫ్రీ వెడ్డింగ్ షూట్కు ఆసక్తి చూపుతున్నారు.కొత్తగా పెళ్లి చేసుకునే దంపతులు పెళ్ళికి ముందు ఫ్రీ వెడ్డింగ్

ఎక్కువగా ప్రాధాన్యమిచ్చి వైవిధ్యభరి తంగా వీడియోలు, ఫొటోలు తీస్తున్నారు. నవ జంట ఎంచుకున్న పాటలకు అనుగుణంగామండప వేదిక పైన స్టెప్పులు ఎలా వేయాలో ఈవెంట్స్ వారు నేర్పిస్తున్నారు.కొత్త పెళ్లి అంట కాలానుగుణంగా మార్పు. ప్రజల ఆలోచనా విధానం కొత్తదనాన్నికోరుకుంటోంది.రెడీమేడ్ ఎక్కువగా ఇష్టపడుతోంది. ఒకప్పుడు పెళ్లి కోసం నెలలతరబడి కసరత్తు జరిగేది.ఊరూ వాడా కలిసి వివాహ వేడుకల్లో పాలుపంచుకునే వారు. కాలానుగుణంగా ప్రజలు మారుతున్నారు.తమకు నచ్చిన విధంగా పెళ్లిని నిర్వహించేందుకు ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు.డబ్బు చెల్లిస్తున్నారు. ఒక్కఫోన్ కాల్ తో కావాల్సినవి సిద్ధం చేసుకుంటున్నారు. ఏర్పాట్ల హడావుడి లేకపోవడంతో కుటుంబ సభ్యులంతా పెళ్లివేడుకను ఆస్వాదిస్తున్నారు.





### షూట్కు ఆసక్తి చూపుతున్నారు

మారుతున్న కాలానికి అనుగుణంగా పెళ్లిళ్ల తోపాటు, భరాత్, బర్త్ డే, తదితర వాటిని వీడియో రూపంలో చిత్రీకరిస్తున్నాం. వెడ్డింగ్ షూట్లు ఈ మధ్యకాలంలో ప్రాధాన్యత ఇస్తున్నారు. వారు కోరుకున్న పాటలను షూట్ చేసి ఇస్తున్నాం.

- రబ్బాని, రాయల్,వీడియో & ఫోటో స్టూడియో, కడ్తాల్



### ఔట్డోర్ ఫొటో షూట్..

పెళ్లికి ముందు జరిపే ప్రివెడ్డింగ్ షూట్ల ను ఔట్డోర్లలో అత్యాధునిక లెన్స్ కెమెరాలు, డ్రోన్, క్రేన్ కెమెరాలను వినియోగిస్తూ సినిమా షూటింగ్ను తలపించేలా షూట్ చేయడం ట్రెండ్గా మారింది. ఔట్డోర్ ఫొటోషూట్లకు నగర శివారు ప్రాంతాలతో పాటు హైదరా బాద్, దూర ప్రాంతాలకు వెళ్లి ఫొటోషూట్ చేస్తున్నాము. ఈ షూటింగ్ను చూస్తున్న చాలామంది సినిమా షూటింగ్ అని భ్రమపడుతున్నారు.

- అలీమ్ అమనగల్లు ఫొటో స్టూడియో

# బీజేపీని విమర్శించే ధైర్యం లేదా?

## గోబెల్స్ ప్రచారం చేయడం గులాబీ పార్టీ లీడర్లకు అలవాటే..

**కేన్స్ సెమీకండక్టర్ పరిశ్రమపై కేటీఆర్‌వి అన్నీ అవాస్తవాలు**

**బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**



**హైదరాబాద్, మహా:** కేన్స్ సెమీకండక్టర్ పరిశ్రమ గురించి కేటీఆర్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఫైర్ అయ్యారు. కేన్స్ పరిశ్రమ హైదరాబాద్ నుంచి గుజరాత్ తరలిపోవడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని కేటీఆర్ ఆరోపించడం బట్టకాల్చి మీద వేయడం లాంటిదేనని, నిరాధార, అసత్య ప్రచారాలు చేయడం అయనకు అలవాటే అంటూ మండిపడ్డారు. కేయెన్స్ ఇక్కడి నుంచి వెళ్లిపోయింది అనడం కంటే కేంద్రం, గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వాలు భారీ సబ్సిడీలు కుమ్మరించి లాక్కుపోయాయని చెప్పడం సబబుగా ఉంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది కేటీఆర్‌కు తెలుసని, తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తుంటారన్నారు. హైదరాబాద్‌లో కూర్చుని రోజూ ఏదో ఒక అంశంపై గోబెల్స్ ప్రచారం చేయడం గులాబీ పార్టీ నాయకులకు అలవాటేనని మండిపడ్డారు. గుజరాత్‌లోని సనంద్‌లో కేన్స్ సెమీకాన్ ఏర్పాటు చేస్తున్న పరిశ్రమకు 'ఇండియా సెమీకండక్టర్ మిషన్' కింద ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం సబ్సిడీ అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు.

**బీజేపీని విమర్శించే ధైర్యం లేకనే..**

గుజరాత్‌లో ఏర్పాటు చేస్తే దీనికింది 50శాతం సబ్సిడీ వస్తుందనే ప్రచారం మొదలు పెట్టడంతో సహజంగానే సెమీకండక్టర్ పరిశ్రమలు ఆ రాష్ట్రం వైపు చూస్తాయని వెల్లడించారు. కేన్స్ ప్రతిపాదిత ప్రాజెక్టు వ్యయం రూ. 3,307 కోట్లు అయితే ఇందులో సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీ కింద రూ. 1653.5 కోట్లు ఉదారంగా లభిస్తాయన్నారు. గుజరాత్ ప్రభుత్వం ప్రోత్సాహకాల కింద కేంద్రం ఇచ్చే సబ్సిడీలో 40 శాతం అంటే మరో రూ.661 కోట్లు అందజేస్తుందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు వ్యయంపై మొత్తం సబ్సిడీ 70 శాతమని, రూ. 2,314.9 కోట్లతో సమానమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద 50 శాతం సబ్సిడీ ఇవ్వాల్సి ఉన్నా ఇతర రాష్ట్రాల విషయంలో అంత ఉదారత చూపించదన్నారు. గుజరాత్ అయితే కేంద్ర సబ్సిడీ విషయం ఆ రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందనే ప్రచారాన్ని సెమీకండక్టర్ పరిశ్రమలు సహజంగానే విశ్వసిస్తాయన్నారు. ఈ సవతి తల్లి ప్రేమ గురించి బీజేపీని విమర్శించే ధైర్యం లేకనే బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరాధార ఆరోపణలు చేస్తోందని కేటీఆర్‌కు మంత్రి కౌంటర్ ఇచ్చారు.

# ఆటంకాలు ఎన్ని వచ్చిన అభివృద్ధే లక్ష్యం...

## గత పాలకుల వల్లనే నేడు ఈ దుస్థితి.. 2వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే శంకర్

**వార్డులో సమస్యలు విన్నవించిన ప్రజలు..దసరా వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

**వర్షంలో పర్యటన కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**



**షాద్ నగర్, మహా:** ఆటంకాలు ఎన్ని వచ్చినా... అభివృద్ధి చేయాల్సిందే, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిందే.... అన్న లక్ష్యంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ పట్టణ అభివృద్ధి కోసం వర్షాన్ని సహితం లెక్క చేయకుండా పట్టణంలోని వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో రాఘవేంద్ర కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, తిలక్ నగర్ కాలనీ, ఆఫీసర్ కాలనీ ఫేస్ 2 కాలనీల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్, విద్యుత్ తదితర అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పర్యటించి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సమస్యలను స్వతహాగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను తెలియజేస్తూ కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా 2వ వార్డులోని కాలనీ వాసులు, ముఖ్యంగా చివరగా ఉన్న తిలక్ నగర్ కాలనీవాసులు సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వీరిని మున్సిపల్, గత పాలకులు పట్టించుకోలేదని అయన ఆరోపించారు. పార్టీలకు అతీతంగా కాలనీ వాసులంతా కలిసిమెలిసి వార్డులను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించడం జరుగుతుందని, ముఖ్యంగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ నియంత్రికను సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామని, అదేవిధంగా ఒక పెద్ద దయాను ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థను సరి చేయించడం జరుగుతుందన్నారు. సమస్యలను పట్టించుకోవాల్సిన గత పాలకులు విస్మరించడంతోనే నేడు ప్రజలు అవస్థలు పడుతున్నారని అయినా ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపెద్ద పనులు చేసామని పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని, అలాంటి మాటలు మానుకొని పనులు చేయాలని, సహకరించాలని ఆయన హితబోధ చేశారు. ఆఫీసర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, తిలక్ నగర్ కాలనీలో ప్రజల అవసరాల కోసం చేపట్టబోయే అభివృద్ధి పనులను దసరా వరకు పూర్తి చేయనున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అడిగిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని వారిని శాలువాలతో సన్మానించి ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, అందె మోహన్, ముబారక్, ఖాదీర్, బచ్చలి నరేష్, రమేష్, జుట్టు అనిల్, క్యూ సెట్ శ్రీను, రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు వినోద్ కుమార్, ఆఫీసర్ కాలనీ ఫేస్ 2 శ్యామ్, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, తిలక్ నగర్ కాలనీ మున్నా, మోబిన్, గఫూర్, అజహర్, అధికారులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# అనిశాకు చిక్కిన ఆమనగల్లు తహసీల్దార్, సర్వేయర్

**తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల విచారణ**

**తహసిల్దార్, సర్వేయర్ అరెస్ట్**



**ఆమనగల్లు, మహా :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు తహసిల్దార్ కార్యాలయం లో మంగళవారం ఏసీబీ అధికారులు విచారణ నిర్వహించి లంచం తీసుకున్నట్లు అంగీకరించడంతో తహసిల్దార్ చింతక్రింది లలిత, మండల సర్వేయర్ కోట రవి లను అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ చెప్పారు. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తన అమ్మమ్మ పేరున ఉన్న భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ పూర్తి చేసేందుకు, పేర్లలో సవరణ కోసం ఆమనగల్లు తహసిల్దారు ను సంప్రదించగా ఆమె యాభై వేలు డిమాండ్ చేసి గత నెల 29 వ తేదీన లంచం తీసుకున్నట్లు వివరించారు. అనంతరం మరో లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని తహసిల్దార్, సర్వేయర్ డిమాండ్ చేయడంతో బాధితుడు సోమవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఆధారాలను సమర్పించడం తో కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగా విచారణ కోసం మంగళవారం కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తో కలిసి ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాలయం చేరుకొని చేపట్టిన విచారణలో తహసిల్దార్ లంచం తీసుకున్నట్టు, తహసిల్దార్, సర్వేయర్ లంచం డిమాండ్ చేసినట్లు రుజువు కావడంతో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే కాల్ చేయండి**

ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో ప్రజలు నిర్మోహమాటంగా 1064 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఏసీపీ శ్రీధర్ తెలిపారు. ఫిర్యాదుదారుని పేరు,వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.ఏసీబీ అధికారుల దాడులతో రైతులు తమ సమస్యలను సైతం పరిష్కరించాలని ఏసీబీ అధికారులకు విన్నవించుకున్నారు. మంగళవారం రాత్రి ఆమనగల్లు లోనే ఉంటామని ఫిర్యాదుదారులు నిర్మొహమాటంగా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.



### షాద్ నగర్‌లో ఎరువుల దుకాణాల

# ఆకస్మిక తనిఖీ

**పరిశీలించిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి**

**షాద్ నగర్, మహా:** రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ లోని పరిగి రోడ్డు ఈడెన్ ప్లాజా దగ్గర ఉన్న మన గ్రోమోర్ ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా యూరియా స్టాక్ ను మరియు ఈ పాస్ మెషీన్ ను పరిశీలించడం జరిగింది. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని అక్కడ ఉన్న స్టోర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులకు అవగాహన కల్పించమని అధికారులకు చెప్పడం జరిగింది మరియు రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో షాద్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, ఏవో టెక్నికల్ శోభారాణి, మన గ్రోమోర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# వాగులు పొంగుతున్న రోడ్లపై ప్రయాణాలు నిలిపివేయాలి

**జిల్లాలో ఎరువుల పంపిణీ పై పటిష్ట పర్యవేక్షణ చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**



**కాటారం, మహా :** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మహా ముత్తారం మండలంలోని ముత్తారం యామనపల్లి కేశవాపూర్ పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లు తో భారీ కేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగుల్లో చేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపై నీళ్లు పారుతున్నందున ప్రజల రావాణా ఏ విధముగా చేస్తున్నారని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాం నగర్ మీదుగా వెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు.

**ఎరువుల పంపిణీ పై పటిష్ట పర్యవేక్షణ చేయాలి : జిల్లా కలెక్టర్**

జిల్లాలో ఎరువుల కొరత రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహా ముత్తారం మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ ఎరువుల లభ్యత, స్టాకు వివరాలను వ్యవసాయ శాఖ ఏఓ అనూషను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. యూరియా అవసరం బాగా పెరిగిపోయిందని రైతులు పంట సాగును దృష్టిలో ఉంచుకుని యూరియా ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.



# మెయిన్ రోడ్ విస్తరణ చర్యలు వేగవంతం

- షాద్ నగర్ మెయిన్ రోడ్ విస్తరణకై అధికారుల పరిశీలన
- మంగళవారం స్థల పరిశీలన చేపట్టిన మున్సిపల్
- కమిషనర్ శ్రీమతి సునీత, హెచ్ఎండిఏ అధికారులు

**షాద్ నగర్, మహా:** షాద్‌నగర్ పట్టణంలో రవాణా సౌకర్యాల మెరుగుదల, భవిష్యత్ నగర అవసరాల అభివృద్ధి దృష్ట్యా మెయిన్ రోడ్ విస్తరణకు సంబంధించిన చర్యలు వేగవంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సునీత, హెచ్ఎండిఏ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపట్టారు. ప్రజల సౌకర్యార్థం, రహదారి రద్దీ నివారణ కోసం, ప్రజల సౌకర్యం నిమిత్తం ఈ విస్తరణ పనులు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకు అధికారులు సమగ్రంగా పరిశీలించి, రోడ్డు విస్తరణకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ రోడ్ విస్తరణ ద్వారా పట్టణానికి సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వచ్చి, వాణిజ్య కార్యకలాపాలు, మరింత వేగవంతం కానున్నాయని, వాహనాల రాకపోకలు మరింత ఇబ్బంది లేకుండా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# అధికారులతో కలిసి గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** రాష్ట్ర ప్రభుత్వం గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారుల తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం పత్తికుంట చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టాపనతో, మొదలైన గణేష్ నవరాత్రులు నిమజ్జనంతో పూర్తవుతుంది, ప్రతిష్టాపన నుంచి పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయాలు సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. నిమజ్జనానికి ఇబ్బంది కలగకుండా రహదారులు సరిచేయాలన్నారు. విద్యుత్ దీపాలతో పత్తికుంట చెరువు వద్ద విద్యుత్ దీపాలంకరణ చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వినాయకుని ప్రతిష్టాప నుంచి నిమజ్జనం వరకు జాగ్రత్త వహించి సరైన భద్రతను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు, విద్యుత్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలపై అధికారులతో కలిసి, డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పర్యటన



**రాజేంద్రనగర్ మహా ;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ, హౌసింగ్ బోర్డ్ లోని మల్లన్న దేవాలయాల పరిసర ప్రాంతాల్లో నూతన్ భూగర్భ డ్రైనేజ్ పైపులైన్, నూతన సీసీ రోడ్డుల కొరకై బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్, ఎస్ బి, అధికారులతో కలిసి కాలనీలో మంగళవారం పర్యటించారు. బస్తి లలో వర్షాల కారణంగా రోడ్లన్నీ గుంతలుగ మారాయి, దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్, తొందరగా మరమ్మతులు, చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. త్వరగా నూతన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. డివిజన్ పరిధిలో సమస్యలు ఉంటే బస్తివాసులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సంసిద్ధంగా ఉంటానాన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వినయ్, డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్, సీనియర్ నాయకులు అడికే జనార్ధన్, అడికే మారయ్య, సాయి రెడ్డి, అడికే పద్మనాభం, రఘునాథ్, మన్మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్,సురేష్, శ్రీకాంత్ రెడ్డి, అడికే శివ, కిట్టు, హరి చంద్ర, రాజు భాయ్,, శంకర్ రెడ్డి, అడికే మల్లేష్, అశోక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువలు కబ్జాతో, సంఘీ గూడా చౌరస్తా ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులు జలమయం

**నీటిని కాలువల ద్వారా తరలించే ప్రయత్నం చేసిన. ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**




**రాజేంద్రనగర్ మహా ;** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని, సంఘీ గూడ ఎర్రకుంట చెరువు నిండి అలుగు పారుతుంది. పారుతున్న నీరు వరద కాలువల ద్వారా అమ్మదుల్ల నగర్ చెరువులోకి వెళ్తుండేది. కానీ గత కొన్నిసంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వర్షాలు పడడంతో సంఘీ గూడ చెరువు (ఎర్రగుంట) నుండి అలుగు పారుతు వరద నీరు సంఘీ గూడ చౌరస్తా నుండి సర్వీస్ రోడ్ ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద చెరువు తలపిస్తుంది. దీంతో సర్వీస్ రోడ్ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మంగళవారం ట్రాఫిక్ ఏసీపి నాగభూషణం, సీఐ ప్రమోద్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది, డి ఆర్ ఐ బృందాలతో కలిసి జెసిబి సహాయంతో వరద నీరును కాలువల ద్వారా తరలించే ప్రయత్నం చేశారు. గతంలోనే కాలువలపై నిర్మాణాలు చేపట్టడంతో, కాలువలు కనిపించకుండా పోయాయి, ఎర్ర చెరువు నుండి వరద నీరు రోడ్డులోకి పారుతూ సర్వీస్ రోడ్డు ఓఆర్ఆర్ బ్రిడ్జి కింద చెరువును తలపిస్తుంది. బ్రిడ్జి కింద నుంచి వాహనాలు వెళ్లకుండా ట్రాఫిక్ పోలీసులు భారీ గ్రేడ్లు ఏర్పాటుచేశారు. గొలుసు కట్టు చెరువులు, కుంటలు, వరద కాలువల ద్వారా ఇతర చెరువులోకి వరద నీరు వెళుతుంది. గత పది సంవత్సరాల నుంచి రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కుమ్మక్కై ప్రజా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వరద కాలువలను చెరువుల కుంటలను సైతం వదలకుండా నిర్మాణాలు చేపట్టారు. చెరువుల కుంటలను వరద కాలువలలో నిర్మాణాలు చేపట్టడంతో వరద నీరు వెళ్లే మార్గం కనుమరుగయ్యాయి. దీంతో చెరువులు నుండి అలుగు పారడంతో ఆ వరద నీరు సర్వీస్ రోడ్లలో బస్తీలోకి వెళ్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

**మాజీ వార్డు సభ్యులు బాలరాజ్**

వరద కాలువలను కబ్జాలు చేయడంతో సంఘీ గూడ చెరువు నిండి ఆ నీరు రోడ్లపైకి గ్రామాల్లోకి ఇళ్లల్లోకి వస్తున్నాయన్నారు. వరద కాలువలను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కుమ్మక్కై కాల్వలను మాయం చేస్తున్నారు. వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వరద కాలువలను గుర్తించి కాలువల ద్వారా నీటిని తరలించాలని అధికారులను డిమాండ్ చేశారు.

# దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష
- సమీక్షా సమావేశానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఆదేశాలు
- రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**షాద్‌నగర్, మహా:** షాద్ నగర్ నియోజక వర్గ వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీవో ఎన్ఆర్ సరిత తదితర స్థానిక అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. వచ్చిన దరఖాస్తులను మరో 15 రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని ఏ ఒక్కటికూడా పెండింగ్ ఉండొద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో అధికారులు మీనామేశాలు లెక్కించకుండా అవసరమైతే ఇతర పనులను పక్కనపెట్టి వెంటనే రేషన్ కార్డుల సర్వే ప్రక్రియతో పాటు అన్ని విషయాలను గ్రహించి వాటిని మూడు వారాల లోపల పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి వెంటనే కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గత రెవెన్యూ సదస్సులకు సంబంధించి షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 3,105 దరఖాస్తులు వచ్చినట్లు సమీక్ష సమావేశాలు అధికారులు ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. ఇందులో 1,937 అప్రూవ్ అయ్యాయని మిగతా 1183 డిజెక్టెడ్ అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికీ 548 దరఖాస్తులు పరిశీలించి పూర్తిచేసినట్టు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పూర్తయిన పనులు కూడా పెండింగ్లో ఉన్నట్లు భూభారతిలో కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే తీసుకువచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు ఏవి ఉండకూడదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ అధికారులకు ఆదేశించారు. మిగతా పనులు ఏవైనా ఉంటే వాటిని పక్కన పెట్టాలని ముందుగా రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కోసం చేపట్టిందని వాటిలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఎమ్మెల్యే కరాకండిగా సూచించారు. అదేవిధంగా రెవెన్యూ పరిపాలన పరమైన విషయాలను ఈ సమీక్ష సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే శంకర్ చర్చించారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే జిఎస్ఆర్ పరామర్శ



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి, బుద్దారం గ్రామాలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ముందుగా లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మొగిలి కోమల కొంతకాలంగా అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమల అంతిమ యాత్ర లో పాల్గొని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుద్దారం గ్రామంలో పెరుమాండ్ల మొగిలి, బండి శాంతమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే వారి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎల్లవేళలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# సబ్బండ వర్ణాల ఆశాజ్యోతి కొండా సురేఖ

### వాడవాడలా ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు.. పేదలకు నిత్యవసర వస్తువులు, అన్నదానాలు, వస్త్రాల పంపిణీ

**వరంగల్ మహా;** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వాడ వాడలా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కొండా దంపతుల అభిమానుల తో కలిసి ఓ పండుగల మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

**గోపాల్ నవీన్ రాజు ఆధ్వర్యంలో..**

మొదటగా మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా వరంగల్ చౌరస్తా లోని మహేశ్వరి గార్డెన్ లో ముఖ్య నాయకులు, అభిమానుల మధ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నేత గోపాల్ నవీన్ రాజ్ భారీ కేక్ కట్ చేసి తూర్పు ప్రజల పక్షాన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో దాదాపు 500 ల మంది ముంపు ప్రాంతాల ప్రజలకు 11 రకాల నిత్యవసర వస్తువులను అందజేశారు.



**కొండా యువసేన ఆధ్వర్యంలో..**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నల్గొండ రమేష్ నేతృత్వంలో కొండా యువసేన నాయకులు బత్తుల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సికేఎం కళాశాల ఎదురుగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలకు, విద్యార్థులకు, మిఠాయిలు పంపిణీ చేశారు.



**కొండా వీరాభిమాని కోడం శివ కృష్ణ ఆధ్వర్యంలో..**

కొండా దంపతుల వీరాభిమాని అయిన కోడం శివ కృష్ణ నేతృత్వంలో 33 వ డివిజన్ లో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకృష్ణ కేక్ కట్ చేసిన అనంతరం స్వీట్లు పంచి, నిరుపేద దివ్యాంగులకు, పారిశుద్ధ్య కార్మికులకు, అంగన్వాడీ టీచర్లకు చీరలు, మగవారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తెరసాల శ్రీధర్, సందీప్ కొండా అభిమానులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. వరంగల్ తూర్పు కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు లోని వాడ వాడలా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, పోశాల పద్మ స్వామి, వస్కుల బాబు, ఫుర్ఖాన్, తోపాటు సీనియర్ నాయకులు మీసాల ప్రకాష్, చిప్ప వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శ్రీనివాస్, కత్తరశాల వేణుమాధవ్, బెదద వీరన్న, యెలుగం సత్యనారాయణ, సయ్యద్ వసీం, సంపత్ కుమార్, దాసరి రాజేష్, తోట వేణు, తోట హరిష్, మబ్బు ప్రవీణ్ కుమార్ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## ఆదివాసులపై పాలకులు కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేయాలి

### ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక



**కాటారం, మహా :** తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఆగస్టు 24న అంబేద్కర్ భవన్, హన్మకొండలో ఆదివాసి హక్కులు కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక పిలుపు నిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ అధ్యక్షతన బాతాళ రాజన్న భవన్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం నందు కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ చార్వాక (SSF), తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (TSUS) రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయినటువంటి జీవించే హక్కును సైతం పాలకులు కాల రాస్తున్నారని, స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి మాత్రం చెందడం లేదన్నారు. ఇందుకు ప్రధాన కారణం పాలకుల వైఫల్యమే అన్నారు. మధ్య భారతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు, విద్యార్థి మేధావి మహిళా ప్రజా సంఘాల నాయకులు మరియు అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ఈనెల 24న జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (TPF) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, తెలంగాణ జన సమితి (TJS) జిల్లా అధ్యక్షులు రత్న కిరణ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు గడ్డం లావణ్య, తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దాసరి రమేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సిలివేరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మడిపల్లి కృష్ణ గౌడ్



**వరంగల్ మహా;** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన సందర్భంగా కొండా దంపతుల ప్రియ శిష్యుడు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మడిపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కేరళలోని శబరిమల శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆరాధనతో అర్చన, అభిషేకాలు ఘనంగా జరిగాయి. కొండా దంపతులు ఆయురారోగ్యాలు, సుసంపన్నంగా ఉండటం తోపాటు రాష్ట్ర అభివృద్ధిలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రజలకు అనేక సేవలు అందించాలని ప్రత్యేక హోమాలు నిర్వహించామని మడిపల్లి కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గురు స్వాములు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవంలో గారేపల్లి వాసికి డాక్టరేట్ ప్రదానం



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గారేపల్లి గ్రామానికి చెందిన శ్తడకమట్ల రమేష్ రామాదేవి దంపతుల కుమారుడు టి. శంకర్ నాగ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నుండి ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ బిరుదు ప్రదానం చేయబడింది. విశ్వవిద్యాలయ 84వ స్నాతకోత్సవం సందర్భంగా మంగళవారం జరిగింది. డాక్టరేట్ బిరుదును ఉస్మానియా విశ్వవిద్యాలయం చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ప్రముఖ ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ తో కలిసి ప్రదానం చేశారు. డాక్టర్ బిరుదు పొందిన తడకమట్ల శంకర్ నాగ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (Ph.D.) పూర్తి చేశారు. డా. బి. సంధ్యరాణి మార్గదర్శకత్వంలో ఆయన "ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన మూల్యాంకనం మరియు తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన జిల్లాలలో రైతుల అభిప్రాయం పై అధ్యయనం" అనే అంశంపై పరిశోధన చేశారు. ప్రతిష్టాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థి అయిన శంకర్ నాగ్ గారు, తన ఇంటర్మీడియట్ కళాశాలలో టాపర్‌గా నిలిచారు. అనంతరం, ఆయన తన పీజీ మరియు పీహెచ్.డి. చదువులను ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోనే పూర్తి చేశారు. ప్రస్తుతం శంకర్ నాగ్ బీఎస్ఎన్ఎల్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా సేవలందిస్తున్నారు. ఈ విశేషమైన విజయాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ అధికారులు, ఆయన గురువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలి

### రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు.. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ మహా;** వ్యవసాయ సాగులో కావాల్సిన విత్తనాలు, యూరియా తో సహా ఇతర ఎరువులు, పురుగు మందుల కోసం పిఎసిఎస్, గ్రోమోర్ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువులు పురుగు మందులు విత్తనాల గోదాం, మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా, ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను కలెక్టర్ దాదాపు నలభై నిమిషాల పాటు అక్కడే ఉండి పరిశీలించారు. పలు ఆధారాలతో యూరియా తోపాటు ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కోసం వచ్చిన రైతుల వివరాలను బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. పిఎసిఎస్, మన గ్రోమోర్ కేంద్రాలలో సరిపోను యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు ఉన్నాయా లేదా అని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. యూరియా సరఫరా సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత రానీయకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు కలెక్టర్ తో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ సదానందం, మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వందే గోమాతరం జిల్లా అధ్యక్షుడిగా శివరాజ్ నియామకం

**వరంగల్ మహా;** ఆధ్యాత్మిక నమో మిషన్ వందే గోమాతరము వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పందికొండ శివ రాజ్ నియామకం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సంబంధిత నియామక పత్రాన్ని విడుదల చేసి శివరాజ్ కు అందజేశారు. సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి సేవ పట్ల ఆసక్తి, శివరాజ్ నిబద్ధతను నమో మిషన్ వందే గోమాతరం సగర్వంగా గుర్తిస్తుందని సంస్థ ప్రతినిధులు ఈ పత్రంలో తెలిపారు. ఈ సందర్భంగా శివ రాజ్ మాట్లాడుతూ తన పై ఎంతో విశ్వాసంతో సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గోమాతరం ప్రతినిధుల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ గోమాతల సంరక్షణకై చిత్తశుద్ధితో పాటు పడతానని శివరాజ్ తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరే



**కాటారం, మహా :** భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మహా ముత్తారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను మంగళవారం పేగడపల్లి గ్రామ సమీపంలోని పెద్దవాగును, మహా ముత్తారం మండలంలోని అలుగువాగును పరిశీలించారు. ప్రమాద భరిత ప్రాంతాల దగ్గర ఏలాంటి సంఘటనలు జరగకుండా కాటారం సిఐ నాగార్జున రావుకు మహా ముత్తారం ఎస్సై మహేందర్ కు తగిన సూచనలను చేశారు. మండలంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం పోలీసులు, ఎటువంటి సహాయం అయినా వెంటనే అందించడానికి సిద్ధంగా ఉన్నారని, ఏదైనా అపత్కర పరిస్థితి ఏర్పడినట్లయితే డయల్ 100 లేదా పోలీసులకు తెలుపాలని, జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజలను రక్షించడానికి రెస్క్యూ టీం అందుబాటులో ఉందని ఆపద సమయంలో ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.



## అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ని తనిఖీ చేసిన సీపీ

### అక్రమ యూరియా రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు
### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, మహా :** అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. యూరియా అక్రమ రవాణా చేసేవారిని గత రెండు రోజుల క్రితం పట్టుకొని కేసు నమోదు కూడా చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని వెల్లడించారు. అంతేకాకుండా జిల్లావ్యాప్తంగా ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. వివిధ మండలాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించినట్లు చెప్పారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్ తదితర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి నిర్ధారణ



**భూపాలపల్లి, మహా :** విద్యాశాఖ సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థసమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం శిబిరం నిర్వహించారు. ఉపకరణాల నిర్ధారణ శిబిరం భవిత కేంద్రం భూపాలపల్లి లో జిల్లా సమీకృత విద్య సమన్వయకర్త సిఎంఓ సామల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల వివిధ రకాల దివ్యాంగులు పాల్గొన్నారు. బెంగళూరు నుండి అలింకో సంస్థ నుండి వివిధ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి 80 మంది దివ్యాంగులకు ఉపకారణాలు నిర్ధారించారు. జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్, ఎంఈఓ దేవా పాల్గొన్నారు. ఈ శిబిరంలో 80 మందికి వివిధ రకాల ఉపకరణాలు అవసరం ఉందని డాక్టర్స్ నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవా గారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి T నాగరాజు గారు అలింకో డాక్టర్స్ మరియు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు మరియు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాడిచర్ల ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్రావు మండలంలోని తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ వన్ లో మూడు రోజులుగా ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా మండలంలో భారీ వర్షాలు పడుతున్నాయి. తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో ప్రతిరోజు 6 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు, ఒక లక్ష క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీస్తారు. దీంతో వర్షాల కారణంగా తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో 18 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. మూడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీసే పని కి ఆటంకం ఏర్పడింది భారీ వర్షాల తో పనులు బ్రేక్ పడడంతో భారీ నష్టం వాటిల్లింది. భారీ వర్షాలు కురుస్తుండడంతో ఓపెన్ కాస్ట్ అంతా వర్షపు నీరు నిలిచిపోవడంతో పాటు బురదమయం అయింది. బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసే వాహనాలన్నీ నిలిచిపోయాయి.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా జరగాలి

- కృత్రిమ కొరత సృష్టిస్తూ యూరియా పక్కదారి పట్టిస్తే చర్యలు
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

**వరంగల్ మహా;** జిల్లాలోని రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘాల, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. వరంగల్ జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు చూడాలని యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్రిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూరియా చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీ లీటర్ల నానో యూరియా సరిపోతుందని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్**

రాయపర్తి మండల కేంద్రం, పిరికెడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అర్హత వివరాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

**ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమై కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల తాసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.



# ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో వర్ష బాధితులకు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా



**ఆదిలాబాద్ మహా :** గత ఐదురోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతీఒక్కరిని ఆదుకుంటామని బాధితులెవరు దిగులు చెందవద్దని ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. స్థానిక పెన్ గంగా గెస్ట హౌజ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయన కు ఘన స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అక్కడే అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో మంత్రి మాట్లాడారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లు , పంటపొలాలు పరిశీలించి బాధితులను ఆదుకుంటూనే మరోవైపు రోడ్లు, వంతెనలకు మరమత్తులు చేపట్టి తిరిగి రాకపోకలు సాగేలా పురుద్ధరించే ప్రక్రియ చేపడతామన్నారు. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాగం ఇదే పనిలో ఉందన్నారు. పంటల సర్వే నిర్వహించి నష్ట అంచనా నివేదికలు వచ్చిన తర్వాత ప్రభుత్వ పరంగా సాయం చేస్తామన్నారు. వర్షాల వల్ల వ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యాన్ని పునరిద్ధరిస్తామన్నారు.ప్రజలెవరూ అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. అనంతరం శాంతి నగర్ కాలనీలో పర్యటించారు.అక్కడి నాళాలు రోడ్లను పరిశీలించారు. జిల్లా వైద్యారోగ్యశాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు.వర్ష బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఆదిలాబాద్ , ఖానాపూర్ , బోథ్ ఎమ్మెల్యేలు పాయలశంకర్,వెడ్మబొజ్జు, అనిల్ జాదవ్ ,జిల్లా కలెక్టర్ రాజర్షిషా , ఎస్పీ అఖిల్ మహాజన్ , అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ సలోని చబ్రా , డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , బోథ్ ఆత్మ చైర్మన్ రాజుయాదవ్ అన్ని శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్రం వివక్ష

## యూరియా ఇవ్వకుండా దోబూచులాడుతుంది

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై సవితి తల్లిలా వ్యవహరిస్తోంది

### కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు ఇది మంచి పద్ధతి కాదు

### బీజేపీ తీరుపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపాటు



**హైదరాబాద్, మహా:** కేంద్రం తీరుపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఇవ్వకుండా కేంద్రం దోబూచులాడుతోందని మండిపడ్డారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని బద్నాం చేసే ప్రయత్నం కేంద్రం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవితి తల్లిలా వ్యవహరిస్తోందంటూ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన యూరియా కోసం తమ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద ఆందోళన చేస్తున్నారన్నారు. పార్టీ ఎంపీల ఆందోళనకు ప్రియాంక గాంధీ కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు రహదారి పైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మీద అక్కసు తో నే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని ఆరోపించారు. యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో పడుకుండని ఫైర్ అయ్యారు.

**బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం..**

రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతోనే యూరియాను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై ఇప్పటికే తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం కేంద్రానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. కేంద్రం వివక్షత చూపడం.. ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. అయితే జస్టిస్ సుదర్శన్ రెడ్డి నీతికి నిజాయితీకి ప్రతీక అని పీసీసీ చీఫ్ అభివర్ణించారు. అలాంటి వ్యక్తిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి ఐదు లక్షల సీయంఆర్ఎఫ్ చెక్కును అందించిన మంత్రి జూపల్లి



**ఆదిలాబాద్ మహా :** తెలంగాణ ప్రభుత్వం బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూల్లి కృష్ణా రావు అన్నారు. మే 27 న తర్నం వంతెన వద్ద ప్రవాహంలో గల్లంతయి మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధినుండి 5లక్షల చెక్కును అందించారు. జైనథ్ మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు తరోడా వంతెన దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుండా వచ్చిన వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి దుర్మరణం చెందారు .ఈ విషాద సంఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సవివరంగా పరిశీలించి, సీయంఆర్ఎఫ్ నుండి బాధితుడి భార్య జ్యోతి గారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా మంజూరు చేసిన చెక్కును ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అందజేశారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ ఆర్థిక సహాయం వారి జీవితంలో కొంత ఉపశమనాన్ని కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్, ఆదిలాబాద్ , ఖానాపూర్ , బోథ్ ఎమ్మెల్యేలు పాయలశంకర్,వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్ ,జిల్లా కలెక్టర్ రాజర్షిషా , ఎస్పీ అఖిల్ మహాజన్ , అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ సలోని చబ్రా , డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , బోథ్ ఆత్మ చైర్మన్ రాజుయాదవ్ అన్ని శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# జంగ్ సైరన్

- సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రకటించిన ఉద్యోగ జేఏసీ
- అక్టోబర్ 12న టీజీఈజేఏసీ చలో హైదరాబాద్
- సెప్టెంబర్ 8 నుండి జిల్లాలకు బస్సుయాత్రలు, ఉద్యోగుల సదస్సులు
- మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు

**హైదరాబాద్, మహా :** ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న ఉదాసీన వైఖరికి నిరసనగా ఉద్యోగ జేఏసీ కార్యాచరణ ప్రకటించింది. ప్రధానంగా పెండింగ్ బిల్లుల మంజూరు, పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల మంజూరు, ఉద్యోగుల ఆరోగ్య పథకం, సీపీఎస్ విధానం రద్దు తదితర 63 డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మంగళవారం హైదరాబాద్ లో భేటీ అయ్యింది. చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాంపల్లిలోని టీఎన్ జీవో భవన్ లో జరిగిన సమావేశంలో 206 భాగస్వామ్య సంఘాలు పాల్గొని కార్యాచరణను ఖరారు చేశాయి. సెప్టెంబర్ 1న పాత పెన్షన్ సాధన సదస్సు హైదరాబాదులో తెలుగు లలిత కళాతోరణం పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహిస్తారు. సెప్టెంబర్ 8 నుండి తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల పర్యటన ఉద్యోగుల చైతన్యం కోసం బస్సు యాత్ర నిర్వహణకు నిర్ణయించారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 8 న వరంగల్ జిల్లా, 9 న కరీంనగర్ జిల్లా, 10న ఆదిలాబాద్ జిల్లా, 11న నిజామాబాద్ జిల్లా, 12న సంగారెడ్డి మెదక్ జిల్లాలు, 15న వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలు, 16న మహబూబ్ నగర్ జిల్లా, 17న నల్లగొండ జిల్లా, 18న ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు, 19 నుండి మిగతా జిల్లాలలో సాగనుంది. ఉద్యోగులు , ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నతీరు నోటితో పలకరించి , నొసటితో వెక్కిరించినట్లుగా ఉందని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ నాయకులు తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను



ఇదిగో తీరుస్తాం, అదిగో తీరుస్తామని కమిటీలు వేస్తూ కాలం గడపడమే తప్ప సమస్యల పరిష్కారం చేయలేదని నాయకులు విమర్శించారు. ప్రభుత్వంతో సామరస్యం ముగిసిందని, డిమాండ్ల సాధనకు తమకు ఇక సమరమే మిగిలిందన్నారు. అందుకే సెప్టెంబర్ 8 నుండి తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యోగులు బస్సు యాత్రలు చేస్తూ ఉద్యోగులను గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు కదిలిస్తామని, చివరగా అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని తెలంగాణ టీజేఏసీ ప్రకటించింది. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం పెండింగ్ బిల్లులు నెలకు 700 కోట్లు ఉద్యోగలోకానికి చెల్లిస్తామని చెప్పినప్పటికీ బకాయిలు ఇప్పటివరకు చెల్లించకుండా తాత్సరం చేస్తున్న ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఉద్యోగుల గోడును పెడచెవిన పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.

# యాదగిరిగుట్ట కు మూడు ఐఎస్ఓ గుడ్ గవర్నన్స్ సర్టిఫికెట్స్

**హైదరాబాద్, మహా :** యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయానికి నాలుగు ఐఎస్ఓ 9001, ఐఎస్ఓ 22000 లతో కలిపి నాలుగు సర్టిఫికేషన్ పురస్కారాలు లభించాయి. దేశంలోనే ఎనర్జి ఆడిట్ నిర్వహించిన మొట్ట మొదటి ఆలయంగా, స్వామివారి అన్న, ప్రసాదాల విషయంలో అత్యంత ఉన్నత ప్రమాణాలు, గుట్ట సందర్శనకు వచ్చే యాత్రికులకు మెరుగైన , సంతృప్తికర సౌకర్యాలు కల్పించడం, భక్తులకు సంతృప్తికరమైన దైవ దర్శనం కల్పించడం, తదితర అంశాలకు ఈ నాలుగు అవార్డులు లభించాయి. గత రెండు నెలలుగా విజయవంతంగా ఐఎస్ఓ ఇన్స్పెక్షన్ సర్టిఫికేషన్, ఆడిట్ ను హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో గుట్టలో నిర్వహించారు. ఈ ఐఎస్ఓ సర్టిఫికెట్లను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ, సి.ఎస్ రామకృష్ణారావుల సమక్షంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ఎండోమెంట్ కమీషనర్, యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్ రావులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ బాధ్యులు ఆలపాటి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి జూపల్లి



**ఆదిలాబాద్ మహా :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ ఫ్లో అవుట్ ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సి దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా కంది శ్రీనివాస రెడ్డి

## వర్ష ప్రభావిత కాలనీలలో ఆహారం పంపిణీ



**ఆదిలాబాద్ మహా:** ఆపత్కాలంలో అత్యవసర సమయాలలో తన ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయని కంది శ్రీనివాస రెడ్డి చెబుతుంటారు. అన్నట్లుగానే శని, సోమ వారాల్లో జరిగిన వర్ష బీభత్సానికి నీటమునిగిన కాలనీలకు అండగా నిలిచారు. కనీసం వండుకునే స్థితిలో లేని కుటుంబాలకు ఆహారం పంపిణీ చేయించారు. వాన ,వరద తాకిడికి ఇళ్లలోకి నీరు చేరి ఎన్నో కుటుంబాలు కలితో ఇబ్బందులు పడకూడదని కంది శ్రీనివాస రెడ్డి ఆహారం పంపించినట్టు సభ్యులు తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలుస్తున్న కంది శ్రీనివాస రెడ్డి కి బాధితులు ధన్యవాదములు తెలిపారు.

# కాలనీ వాసుల నిరసన



## కాలనీ వాసుల నిరసన

**ఆదిలాబాద్ మహా :** న్యూ హౌసింగ్ బోర్డు ఓనర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉన్న కాలనీ పార్క్ స్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టడాన్ని సొసైటీ సభ్యులు ఖండించారు. మంగళవారం కాలనీలోని అక్రమ నిర్మాణం వద్ద వారు మీడియాతో మాట్లాడారు. న్యూ హౌసింగ్ బోర్డు 4వ, 5వ జోన్లో ఉన్న పార్క్ స్థలంతో పాటు ప్రతీ ఇంచు భూమి సొసైటీ ఓనర్ల సొంతమని పిల్లల ఆటవిడుపు కోసం పార్క్ స్థలం కేటాయించామని అన్నారు. గత ప్రభుత్వం ఇతే స్థలంలో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు దాన్ని తొలగించి ఆస్థలంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ పార్క్ స్థలం వద్ద నిరసన తెలిపారు. సొసైటీ యజమానుల అనుమతి లేకుండా పార్కు స్థలంలో నిర్మాణాలు చేపట్టడం సరికాదని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని పార్క్ స్థలాన్నికాపాడాలని కోరుతున్నారు.

# ఉల్లిపిట్ట జలపాతం కళ్లనిండా సౌందర్యం



**ఆదిలాబాద్ మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీ మండలంలోని ఉల్లిపిట్ట జలపాతం పరవళ్లు తొక్కుతోంది. జిల్లాలో రెండు రోజులగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో జలకళ సంతరించుకుంది. దీంతో సందర్శకులను జలపాతం విశేషంగా ఆకర్షిస్తోంది. పచ్చని కొండల మధ్య నుంచి ఎత్తైన ప్రదేశం నుంచి కిందకి దూకుతున్న జలధార అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరిస్తోంది. ఆసిఫాబాద్ జిల్లాతో పాటు జలపాతం నిండుగా పారుతుండడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పర్యాటకులు జలపాతం అందాలను తిలకించడానికి తరలి వస్తున్నారు. పెరుగుతున్న ప్రవాహంతో జలపాతం మరింత ఆకర్షణీయంగా మారింది.

# కాగార్ ఆపరేషన్ నిలిపివేయాలి

## మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలి



**మంచిర్యాల, మహా :** ఈ నెల 24న అంబేద్కర్ భవన్ వరంగల్ లో జరుగు కాగార్ ఆపరేషన్ నిలిపివేయాలి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు కొనసాగించాలని నిర్వహించే బహిరంగ సభనుజయప్రదం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అదివాసి హక్కుల పోరాట సంఘీభావవేదిక డిమాండ్ చేసింది. మంగళవారం మంచిర్యాల జిల్లా సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమాక్రసి కార్యాలయంలో గోడపత్రాలను ఆవిష్కరించింది. ఈ గోడ పత్రాలు విడుదల చేసిన వారిలో న్యూ డెమాక్రసి జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జాలి దేవరాజు, ఐ ఫ్ టి యు జిల్లా అధ్యక్షులు టి. శ్రీనివాస్.ఐ ఫ్ టి యుకార్యదర్శి, బ్రహ్మనందం, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గంట సత్యం, పౌరహక్కుల సంఘం నాయకులు సారయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్, అసంఘటితకార్మికసంఘం రాష్ట్రనాయకులు బంటు శ్రీవాస్, అరునోదయ నాయకులు జ్యోతి, రైతు సంఘం నాయకులు ముడి మడుగుల మల్లన్న, చంద్రయ్య, పోషన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాఘర్ ఆపరేషన్ కు వ్యతిరేకంగా జరుగు భాహిరంగసభలో ప్రజలు అధికశంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి

## సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సత్యాగ్రహ దీక్ష.. ఇదే అంశంపై స్పీకర్‌కు లేఖ




**కాగజ్ నగర్ మహా:** ప్రభుత్వం తీసుకువచ్చిన జి.ఓ. నెం.49 పై పోడు రైతులు, ఆదివాసీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,ఈ జీవోను తక్షణమే రద్దు చేసి, పోడు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్పీకర్‌కు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు లేఖ రాశారు. 49 జీవో వల్ల గిరిజన రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని, అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇప్పటికే దశలవారీగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం తాత్కాలికంగా ఆ జీవో అమలును నిలిపివేసినా, తిరిగి అమలు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.పోడు రైతుల పక్షాన పోరాటం కొనసాగించేందుకు తాను సత్యాగ్రహ దీక్ష ప్రారంభించినట్లు హరీష్ బాబు స్పష్టం చేశారు. అయితే సోమవారం ఉదయం పోలీసులు ఆయనను గృహ నిర్బంధం చేయగా, సాయంత్రం తన నివాసంలోనే దీక్షను ప్రారంభించారు. ఎమ్మెల్యే దీక్షకు వివిధ గ్రామాల నుండి రైతులు తరలివచ్చి మద్దతు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని మంగళవారం వైద్యుల బృందం పరిశీలించింది.



## భారీగా రోడ్డెక్కిన సినీ కార్మికులు..
# స్తంభించిన టాలీవుడ్

టాలీవుడ్ సినీ కార్మికులు 16వ రోజు కూడా సమ్మెలో పాల్గొన్నారు. తమ వేతనాలు పెంచాలంటూ ఇందిరానగర్‌లో పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నారు. సినీ కార్మికుల ఐక్యవేదిక పేరుతో 24 క్రాఫ్ట్స్‌కు సంబంధించిన కార్మికులు నిరసనకు పిలుపునిచ్చారు. ఇప్పటికే తమ వేతనాల పెంపు అంశాన్ని ఫెడరేషన్ నాయకులు చిరంజీవికి వివరించారు. ఈరోజు సాయింత్రం జరిగే ఫిలిం ఛాంబర్, కార్మికుల ఫెడరేషన్ చర్చలతో సమ్మె సమస్య ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 16వ రోజు సమ్మెతో టాలీవుడ్ ఇప్పటికే స్తంభించింది. షూటింగ్స్ లేక సగటు కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమావేశం అనంతరం నేడు మరోసారి ఫెడరేషన్ నాయకులతో పాటు నిర్మాతలు కూడా చిరంజీవిని కలవనున్నారు. నిర్మాతలు పెట్టిన మొత్తం నాలుగు కండిషన్స్‌లలో రెండు కండిషన్స్ దగ్గర మాత్రమే పేచీ ఏర్పడింది. కార్మికులకు ఫ్లెక్సిబుల్ కాల్షీట్స్.. ఆపై రెండో ఆదివారం, ప్రభుత్వ సెలవు రోజుల్లో మాత్రమే డబుల్ పేమెంట్ వంటి అంశాలను కార్మిక సంఘాలు వ్యతిరేఖిస్తున్నాయి.



# నంబర్ గేమ్ కొత్త సమస్య..
## కమల్ హాసన్ థగ్‌లైఫ్ ఫెయిల్యూర్‌పై శృతిహాసన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషించిన కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించింది శృతిహాసన్. కూలీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు, కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ భామ కూలీ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన తండ్రి కమల్ హాసన్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్ లీడ్ రోల్‌లో నటించిన థగ్‌లైఫ్ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. అయితే ఇంటర్వ్యూలో థగ్‌లైఫ్ ఫెయిల్యూర్ మీ తండ్రిపై ప్రభావం చూపుతుందా.? అని అడిగిన ప్రశ్నకు శృతిహాసన్ తనదైన శైలిలో స్పందించింది. పదేళ్ల క్రితం నంబర్స్ (అంకెలు) కు సంబంధించిన చర్చ జరుగలేదు. తన సొంత డబ్బంతా సినిమాకే ఖర్చు పెట్టే మనస్తత్వం నుండి నాన్నగారు వచ్చారు. జనాలు అంచనాలు వేసే నంబర్ గేమ్స్ ఆయనను ప్రభావితం చేయవంది శృతిహాసన్. అంతేకాదు ఇది (నంబర్ గేమ్) నవతరం ధనవంతుల సమస్య అని నేను అనుకుంటున్నానని చెప్పుకొచ్చింది. కమల్ హాసన్ స్వభావం మీ మీద పడిందా అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అవును ఆయన స్వభావం (నీడ) నాపై ఎప్పుడూ ఉంటుంది. కానీ దానిని ఎదుర్కొంటానా..? లేదా అది అక్కడే ఉందని తెలుసుకుని నా డైరెక్షన్‌లో నేను నడుస్తున్నానా..? అనేది తెలియాలి. అప్పా (నాన్న) నాలోని వెలుగును కప్పి ఉంచే నీడగా కంటే.. నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడిలా ఉంటారంది శృతిహాసన్. మొత్తానికి శృతిహాసన్ తన తండ్రి గురించి గొప్పగా చెప్పకనే చెబుతూ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# ‘లవ్ యూ రా’ కడుపుబ్బా నవ్వించేస్తుంది: హీరో చిన్ను

చిన్ను హీరోగా, గీతికా రతన్ హీరోయిన్‌గా సముద్రాల మంత్రయ్య బాబు, కొన్నిపాటి శ్రీనాథ్ ప్రజాపతి నిర్మాతలుగా రానున్న చిత్రం ‘లవ్ యూ రా’. ఈ మూవీకి ప్రసాద్ ఏలూరి దర్శకత్వం వహించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన ఈవెంట్‌ను సోమవారం (ఆగస్ట్ 18) నాడు నిర్వహించారు. ఈ క్రమంలో ‘ఏ మాయ చేశావే పిల్లా’, ‘వాట్సప్ బేబీ’, ‘యూత్ అబ్బా మేము’, ‘దైవాన్నే అడగాలా’ అనే పాటలను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో..హీరో చిన్ను మాట్లాడుతూ .. ‘‘లవ్ యూ రా’ నాకు మొదటి చిత్రం. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో మా వెన్నంటే నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రసాద్ గారు నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చారు. ‘లవ్ యూ రా’ ఆద్యంతం అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఉంటుంది. గీతిక పాత్రకు ప్రాణం పోశారు. కృష్ణ సాయి కారెక్టర్ అందరినీ నవ్విస్తుంది. చంద్ర శేఖర్ గారి పాత్ర చాలా బాగా వచ్చింది. మా చిత్రంలో హారర్, కామెడీ, లవ్ ఇలా అన్ని అంశాలుంటాయి. ఈశ్వర్ గారు మాకు మంచి పాటలు ఇచ్చారు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. మీడియా సపోర్ట్ ఉంటేనే మాలాంటి వాళ్లు ఆడియెన్స్ వరకు చేరుకుంటాం. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ .. ‘‘లవ్ యూ రా’ చిత్రం సెప్టెంబర్ 5న రాబోతోంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. శ్రీనాథ్ గారు చెప్పినట్టుగా ఈ మూవీ వందకు రెండొందల శాతం సక్సెస్ అవుతుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్’ అని అన్నారు. హీరోయిన్ గీతిక మాట్లాడుతూ .. ‘‘లవ్ యూ రా’ టీం అంతా కలిసి ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మా మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.



# డిఫరెంట్ పాత్రలో రష్మిక..

ప్రస్తుతం పాన్ ఇండియా హీరోయిన్లలో టాప్‌లో దూసుకుపోతున్న రష్మిక.. వరస సినిమాలతో బిజీగా ఉంది. ఈమె హిందీలో చేసిన లేటెస్ట్ మూవీ 'థామా'. 'స్త్రీ' యూనివర్స్‌లో భాగంగా వస్తున్న నాలుగో మూవీ ఇది. ఇంతకుముందు భేడియా, స్త్రీ, ముంజ్య చిత్రాలు వచ్చాయి. ప్రేక్షకుల్ని అలరించాయి. ఇప్పుడు 'థామా' పేరుతో ఈ మూవీలో రష్మిక, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటించారు. తాజాగా టీజర్‌ని 'వరల్డ్ ఆఫ్ థామా' పేరుతో రిలీజ్ చేశారు. గతంలో రష్మిక చెప్పినట్లు అతీంద్రియ శక్తులతో కూడిన రొమాంటిక్ సినిమాగా 'థామా' తీశారు. టీజర్‌లో రష్మిక.. ఇదివరకు ఎన్నడూ చూడనటువంటి పాత్రలో కనిపించింది. బోల్డ్‌గా కనిపిస్తూనే భయపెట్టింది కూడా. ఇందులో రష్మిక, దెయ్యంగానూ యాక్ట్ చేసినట్లు అనిపిస్తుంది. ఈ సినిమాకు ఆదిత్య సర్పోట్దర్ దర్శకుడు. హారర్ స్టోరీ అయినప్పటికీ.. ప్రేమకథని కూడా చూపించబోతున్నారు. ఈ దీపావళికి మూవీ థియేటర్లలోకి రానుంది.

# ప్రభాస్ గురించి తమిళ డిస్ట్రిబ్యూటర్ చెప్పిన నిజాలు



మిగతా హీరోలతో పోలిస్తే ప్రభాస్ పెద్దగా బయట కనిపించడు. తన సినిమాలేవో తాను చేసుకుంటూ ఉంటాడు. రిలీజ్ టైంలో, అది కూడా సమయం దొరికితేనే ప్రమోషన్లలో పాల్గొంటూ ఉంటాడు. ప్రభాస్ గురించి రూమర్స్ వస్తుంటాయి గానీ అవి నిజమో కాదో అనేది కూడా పెద్దగా తెలియదు. కానీ ఇప్పుడు ఓ తమిళ డిస్ట్రిబ్యూటర్ చెప్పిన విషయం మాత్రం వైరల్ అవుతోంది. ప్రభాస్.. తమకు రూ.50 కోట్ల తిరిగిచ్చాడని సదరు వ్యక్తి చెప్పుకొచ్చాడు. 'బాహుబలి' తర్వాత ప్రభాస్ చేసిన సినిమాలు.. బాక్సాఫీస్ దగ్గర ఫెయిలవుతూ వచ్చాయి. 'సాహో', 'రాధేశ్యామ్', 'ఆదిపురుష్' చిత్రాలకు కలెక్షన్స్‌తో పాటు కొంతమేర నష్టాలు కూడా వచ్చాయి. ఇప్పుడు అదే విషయాన్ని ఓ తమిళ డిస్ట్రిబ్యూటర్ చెప్పుకొచ్చాడు. 'రాధేశ్యామ్' మూవీకిగానూ ప్రభాస్.. రూ.100 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకున్నాడని, కానీ సినిమా ఆడకపోయేసరికి రూ.50 కోట్లు నిర్మాతకు ఇచ్చాడని, ఈ మొత్తాన్ని నష్టపోయిన డిస్ట్రిబ్యూటర్లకు ఇవ్వమని కోరాడని వైరల్ అవుతున్న వీడియోలో సదరు డిస్ట్రిబ్యూటర్ చెప్పాడు. మరి ఇది ఎప్పటి వీడియోనో తెలియదు గానీ ఇప్పుడు వైరల్ అవుతోంది. ప్రభాస్ చేసిన పనిని నెటిజన్లు మెచ్చుకుంటున్నారు. ఇప్పటి జనరేషన్‌లో చాలామంది హీరోలు.. పారితోషికం ఎక్కువగానే తీసుకుంటున్నారు గానీ ఫ్లాప్ అయిన నష్టాలొస్తే మాత్రం తిరిగి ఇచ్చేందుకు మాత్రం పెద్దగా ఆసక్తి చూపించరు. అలాంటి వాళ్లతో పోలిస్తే ప్రభాస్ డిఫరెంట్ అని చెప్పొచ్చు. ప్రభాస్ సినిమాల విషయానికొస్తే.. 'రాజాసాబ్' చివరిదశ పనుల్లో ఉంది. లెక్క ప్రకారం డిసెంబరు 5న థియేటర్లలోకి రావాలి. కానీ సంక్రాంతికి వాయిదా పడొచ్చనే రూమర్స్ వినిపిస్తున్నాయి. మరోవైపు 'ఫౌజీ'(వర్కింగ్ టైటిల్) షూటింగ్ సగానికి పైగా పూర్తయినట్లు తెలుస్తోంది. ఇది వచ్చే వేసవికి రిలీజ్ కావొచ్చని అంటున్నారు. వీటితోపాటు సెప్టెంబరు చివర్లో సందీప్ రెడ్డి వంగా తీయబోయే 'స్పిరిట్' షూటింగ్‌లోనూ ప్రభాస్ పాల్గొననున్నాడు.



# ఆ ఫోటోలు నాకు మంచి జ్ఞాపకాలు: శ్రీదేవి విజయ్‌కుమార్

‘‘సుందరకాండ’ మంచి వినోదాత్మక చిత్రం. కథ వినగానే షాక్ అయ్యాను. ఈ చిత్రంలో నేను చాలా మంచి బలమైనపాత్ర చేశాను. అందరూ థియేటర్స్‌కి వెళ్లిచూడొచ్చు’’ అని హీరోయిన్ శ్రీదేవి విజయ్‌కుమార్ తెలిపారు. నారా రోహిత్ హీరోగా వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో రూపొందిన సినిమా ‘సుందరకాండ’. శ్రీదేవి విజయ్ కుమార్, వృతి వాఘాని హీరోయిన్లుగా నటించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీదేవి విజయ్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ–‘‘కొంత గ్యాప్ తర్వాత మళ్లీ వెండితెరపై నన్ను నేను చూసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నేను హీరోయిన్ గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకుని, ఓపాపకి జన్మనిచ్చాను. ఆ తర్వాత కొన్ని టీవీ ప్రోగ్రామ్స్ చేశాను. ఇప్పుడు నా కుమర్తె స్కూల్‌కు వెళుతోంది. సో.. నేను మళ్లీ సినిమాలతో బిజీ అవ్వాలనుకుంటున్నాను. ఈ సినిమాలో నేను స్కూల్ డ్రెస్‌లో కనిపించే సన్నివేశం ఉంది. ఈ సీన్ కోసం చాలా కష్టపడ్డాను. డైట్ ఫాలో అయ్యాను. నా కుమార్తె, నేను స్కూల్ డ్రెస్‌లో ఉన్న ఫోటోలు నా దగ్గర ఉన్నాయి.. ఇవి నాకు మంచి జ్ఞాపకాలుగా ఉండిపోతాయి. ప్రభాస్‌గారి తొలి సినిమా ‘ఈశ్వర్’లో నేను హీరోయిన్ గా చేశాను.. తను పెద్ద స్టార్ అవుతాడని మేం అప్పుడే ఊహించాం.. మేం ఊహించిన దాని కన్నా పెద్ద స్టార్ అయ్యారు’’ అని చెప్పారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com